LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

జిల్లాకైమ

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 71 | సంచిక : 14 | 7.4.2000 శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

నవతకోర మహిళలకు స్వాగతం
ఆధునిక డిజైన్లకు, నమ్మకమైన, నాణ్యమైన నగలకు
మా షోరూంకు విచ్చేయండి.
KJ KRISHNA JEWELLERY
(CENTRALLY AIR-CONDITIONED)
Chinna Bazaar, Nellore - 1, Ph: 327531, 324680

దివాలాఖజానా దిగులుతో బాబుకు ఎక్కని క్లింటన్ కిక్కు!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి క్లింటన్ పొగడ్తల నంతోషం అనుభవించే అవ్వడం కలగడం లేదు. దినదినానికి దివాలా తీస్తున్న రాష్ట్ర ఖజానా ఆయనకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నది. ప్రభుత్వం చేతిలో చిల్లి గవ్వ డబ్బు లేదు. ఈ నెల ఉద్యోగులకు జీతాలే 3తేది ఇచ్చారు. అది బ్రాందీ షాపుల లైసెన్స్ రెన్యువల్ ఫీజుల రూపేణా మద్యం వ్యాపారులు ఒక్కసారిగా వెయ్యి కోట్ల వరకు చెల్లించడంతో సాధ్యపడింది. అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిసారిలాగా ఈ నెలలో నల్లిడి బియ్యం పంపిణీ జరగలేదు. మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు అసలే సైనలు లేక అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం చేసిన బియ్యం ధర పెంపు నిర్ణయం పెనుగులి పడింది. కొత్త ధరలో బియ్యంకొని రేషన్ షాపుల ద్వారా పంచడం అసాధ్యం. ధర తగ్గించమంటే ఆర్థిక మంత్రి అంగీకరించడం లేదు. కనీసం ఆరు రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వమూ ధర పెంచితే తప్ప నల్లిడి బియ్యం సరఫరా చేయలేదు. నాలుగైదు నెలల్లో పంచాయతీ ఎన్నికలు జరపవలసి వున్న తరుణంలో అటువంటి నిర్ణయం తీసుకోవడం చంద్రబాబుకు ఇష్టం లేదు. అట్లని అప్పటి దాకా 30వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. వడ్డీ భారం అపరిమితమై పోయింది. ఇంక కొత్తగా అప్పులు పుట్టే అవకాశం లేదు. ప్రపంచ బ్యాంకు ముందు భిక్షమెత్తినా సైనలు రాలే సూచనలు కన్పించడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులను దారి మళ్లించి ఏ పనులూ నిల్చిపోయాయి. ఇప్పటి వరకు పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు.

30 వేల కోట్లకు చేరిన రుణభారం

వరకు బియ్యం సరఫరా ఆపడం సైతం ఆత్మహత్యా సదృశ్యమౌతుంది.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తున్నదని, విపత్కర పరిస్థితులలో మాత్రమే వినియోగించవలసిన కేంద్ర అండ్ మిన్స్ పద్దును విచక్షణారహితంగా వాడుతున్నారని కంట్రోలర్ జనరల్ నివేదిక తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ అప్పులు పూటకూపూట నెట్టుకొని వస్తున్నారు. తెలుగుదేశం రెండవసారి అధికారంలోకి రావడానికి ప్రధానంగా దోహదం చేసిన జన్మభూమితో సహా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలన్నీ నిల్చిపోయాయి. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల గతి మరీ అధ్వాయమై పోయింది. ఎక్కడా ఒక్కపైసా పెట్టుబడిలో పనులు జరగడం లేదు. నాబార్డు పథకం కింద అమలు జరిగే పథకాల క్రింద విడుదల చేసిన బాండ్లు దీనికి అదనం. అయినా ఏ పూటకూపూట వెతుకులాటే! రాష్ట్రంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ పరిస్థితీ బాగా లేదు. ఆల్విన్ వంటి సంస్థలు మూతపడిపోయాయి. విద్యుత్ బోర్డును సైతం దివాలా తీయించారు. విశాఖ ఉక్కు, సింగరేణి బొగ్గు సమస్యల్లో కూరుకపోయి వున్నాయి. హైటెక్ సిటీ ప్రచారం చేసుకొంటూ, కంప్యూటర్లతో కాలక్షేపం చేస్తూ కాలం గడిపేస్తున్నారు ముఖ్యమంత్రి.

ఈ పరిస్థితి ప్రభావం ప్రజలపై పడక పోయినా తెలుగుదేశం ఎమ్మెల్యేలపై మాత్రం స్పష్టంగా కన్పరుతున్నది. తాము ఏ విజ్ఞప్తి పత్రం తీసుకవెళ్లినా చించి చెత్తబుట్టలో వేసేస్తున్నారని చంద్రబాబుపై రుసరుసలాడుతున్నారు ఎమ్మెల్యేలు. డబ్బుతో ముడిపడిన ఏ కోరికనూ, అదెంత చిన్నదైనా సరే పట్టించుకోక పోవడంతో ఎమ్మెల్యేలకు పిచ్చెక్కినట్లు వుంది. గత టరమ్‌లో జన్మభూమి క్రింద బాగా తెనమరిగిన వారు ఇప్పుడు రాబడి లేక అల్లాడి పోతున్నారు. బదిలీల వంటి సిఫార్సులు చంద్రబాబు దగ్గర ఎప్పుడూ పని చేయవు. ఇంకెందుకు తాము ఎమ్మెల్యేలుగా గెల్చింది అన్నది వీరి ఆక్రోశం.

ఈ దారుణ రుణభారం నుంచి రాష్ట్రం ఎప్పటికి గట్టెక్కుతుందో, ఎట్లా ఎక్కిస్తారో ఆలోచనకు అందడం లేదు. రామన్న నాలుగైదు నెలలు చంద్రబాబు రాజకీయ చతురతకు పరీక్షా కాలం.

800కోట్లకు 'తెలుగు' విద్యుత్‌షాక్

విద్యుత్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం రాష్ట్ర ప్రజలపై పెనుభారం మోపబోతున్నది. ఒకేసారి 800 కోట్ల రూపాయల మేర ఛార్జీలు పెంచబోతున్నారు. ఇది 15శాతం పెంపకంతో సమానం. కరెంట్ రేట్లు పెంచాలని ట్రాన్స్‌కో చాలా కాలం నుంచి కోరుతున్న మాట నిజమేకాని, ఆ పెంపకం ఇంత భయంకరంగా వుంటుందని ఎవరూ వూహించలేదు. ఎవర్నీ వదలి పెట్టలేదు - పెంపకం విషయంలో! విచిత్రమేమిటంటే సంపన్న వర్గాల కంటే పేదలపైనే అధికభారం మోపారు. 100 నుంచి 300 యూనిట్లలోపు కరెంట్ వినియోగించే పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు యూనిట్‌కు 90పైసలు అదనంగా చెల్లించాలి. ఇది దాదాపు 43శాతం పెంపకం; నెలకి 400 యూనిట్ల కంటే అధికంగా వాడే సంపన్నులు 50 పైసలు అదనంగా చెల్లించాలి. ఇది కేవలం 18 శాతం పెంపుదల క్రింద లెక్క. ధరల పెంపకంలో పేదలను చావ బాదాలని నిర్ణయానికి చంద్రబాబు ఎందుకు వచ్చారో ఆయనకే తెలియాలి. వ్యవసాయం మీద కూడా దాదాపు 60శాతం రేటు పెంచారు. 3హార్స్ పవర్ లోపు 100 (60శాతం); 3,5 హార్స్‌పవర్‌లకు రు150లు (60శాతం); 10 హార్స్ పవరకు రు200లు (50శాతం) ధర పెంచారు. రయతల్ళింది వాణిజ్య వర్గాల వారిని మాత్రమే. వారు యూనిట్‌కు 75పైసలు అదనంగా చెల్లిస్తే చాలు, అది 15శాతంతో సమానం. అయితే వాణిజ్య వర్గాలు ఇప్పటికే చాలా అధిక మొత్తం కర్చున్నాయి. ఈ కొంచెం కూడా వారికి అలివి మాలిన బరువు క్రిందే లెక్క.

పేదలపైనే పెనుభారం

అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు వూరుకుంది. ఇప్పుడు ధరల పెంపు నిర్ణయం తీసుకోవడం దోషం. సాధారణంగా ఇటువంటి కీలక నిర్ణయాలు అసెంబ్లీలో ప్రకటించడం సాంప్రదాయం. అయితే ఇంత స్థాయిలో పెంపు ప్రతిపక్షాలు తనపై విరుచుక పడతాని అవకాశం ఇస్తుందనే భయంతో సమావేశాల ముగింపు కోసం ఎదురు చూశారు ముఖ్యమంత్రి.

విద్యుత్ ఛార్జీల పెంపకం మాత్రం నిస్సందేహంగా చంద్రబాబు ప్రభుత్వ అసమర్థత క్రింది లెక్క. ఆయన ముఖ్యమంత్రి అయిన కొత్తల్లోనే కరెంట్ ఛార్జీలు అపరిమితంగా పెంచారు. విద్యుత్ బోర్డు నష్టాలలో వుందని, తాను ప్రత్యేక శ్రద్ధతో లోపాలు సరిదిద్ది పరఫర క్రమబద్ధం చేస్తానని అప్పుడు నమ్మబలికారు. ఆ సంస్కరణల కోసం అని చెప్పి బోర్డును రెండు ముక్కలు చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి 2500 కోట్లు అప్పు తెచ్చారు. వీటితో రాష్ట్రంలో కరెంట్ కరవు తీరిపోతుందని ప్రజలకు వాగ్దానం చేశారు.

కాని ఇప్పుడు జరిగింది అందుకు పూర్తి విరుద్ధం. సంస్కరణలు, విభజన, ప్రపంచ బ్యాంకు అప్పుల తర్వాత బోర్డుకు నష్టాలు అపరిమితంగా పెరిగిపోయాయి. ఇప్పుడు దాదాపు 3500 కోట్ల ఆదాయం లోటులో నడుస్తున్నది బోర్డు. ఆ సాకు చూపి ఇంతగా ధరలు పెంచారు. ప్రభుత్వం చెప్పే లెక్క, తమకు కేవలం 800 కోట్ల రూపాయల అదనపు ఆదాయం మాత్రమే వస్తుందని; అది అబద్ధం. బోర్డు సంవత్సరాదాయం ఇప్పుడు 5443 కోట్ల రూపాయలు. పెంచిన కనీస ధర 15శాతం; గరిష్టం 60శాతం. నగటున 30శాతం అదనపు రాబడి వస్తుందనుకున్నా కనీసం 1500 కోట్ల రూపాయల మేర ధరలు పెంచినట్లు లెక్క. పచ్చి అబద్ధాలను పరమ సత్యాలుగా నమ్మించడంలో చంద్రబాబు ఘనాపాటి. ఈ విషయంలోనూ ఆయన చెప్తున్నది నిజం మాత్రం కాదు. ప్రజలను చావబాదుతున్నారాయన. దేశంలో మరి ప్రభుత్వం కూడా ఇంత పాపం చేయదు, చేయలేదు.

పోని ఇంతగా ధరలు పెంచినందుకు కరెంట్ సరఫరా సక్రమంగా వుంటుందా అంటే, అదీ లేదు. పట్టణాలలో రోజుకి ఆరు గంటలు కోత విధిస్తుంటే, పల్లెల్లోల్లో

తారువ 12వ పేజీలో

చావు భయంతోనే సర్దుబాటు

నక్సలైట్లతో సంధికి సిద్ధం అని ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఒక కొత్త వివాదానికి తెర లేపారు. నక్సలైట్లతో చర్చలకు సుముఖత వ్యక్తం చేయడంతోపాటు, నక్సలైట్ల పట్ల సానుభూతి, వారితో వ్యక్తిగత సంబంధాలు కల్గిన విప్లవ గాయకుడు గద్దర్, విప్లవ రచయిత వరవరరావులకు ప్రభుత్వ పక్షంగా ఆహ్వానం సైతం అందచేశారు. నక్సలైట్లను శీఘ్రంగా అణచివేయడానికి కేంద్ర హోం మంత్రి ఎల్‌కె. అద్వాని ఢిల్లీలో ప్రత్యేక సమావేశం జరుపుతున్న సమయంలో రాష్ట్రంలో ఈ ప్రకటన బయల్పడడం దోషం. మరీ విచిత్రమేమిటంటే - నక్సలైట్ల సభలో పాల్గొన్నట్లు తమకు సాక్ష్యాధారాలు లభించాయని ప్రకటించి క్రిమినల్ కేసు దాఖలు చేసిన తర్వాత వరవరరావుకు ప్రభుత్వ పిలుపు అందడం. ఇవి రెండూ ఒకదానికొకటి విరుద్ధ సంఘటనలు.

మంత్రి మాధవరెడ్డి హత్య తర్వాత రాష్ట్ర పోలీసు యంత్రాంగం నక్సలైట్ల సమస్యను చాలా శీఘ్రంగా పరిగణించడం ప్రారంభించింది. తమకు అధునిక ఆయుధాలు ఇవ్వాలని, వాహనాలు కావాలని, హెలికాప్టర్‌లు వాడకానికి అనుమతించాలని, నిధుల కేటాయింపు పెంచాలని వారు ప్రభుత్వాన్ని వత్తిడి చేయడం ప్రారంభించారు. కేంద్ర సైతం చొరవ చూపి వీహార్, అంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కోసం ప్రయత్నం ప్రారంభించింది. పీపుల్స్ వార్ గ్రూప్‌ను దేశవ్యాప్తంగా నిషేధించాలన్న ప్రతిపాదన చేసింది. రాష్ట్రాలకు నక్సలైట్ల అణచివేత కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు చేయడానికి సిద్ధపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నక్సలైట్లతో చర్చలకు సిద్ధపడడం దోషం. చంద్రబాబు పిల్చినంత మాత్రాన అన్నలు అడవి వదలిపెట్టి సెక్రటేరియట్‌లో చర్చలకు రెడీ అయి వస్తారని కోవడం భ్రమ. ప్రభుత్వ

నక్సల్స్ పట్ల మారిన వైఖరి

వ్యవస్థ పట్లనే విశ్వాసం లేని ఉద్యమం వారిది. ప్రభుత్వంతో చర్చలకు వారెందుకు వూనుకొంటారు? అది తెలిసి వారికి ఆహ్వానం అందచేయడానికి కారణమేమిటన్నది ప్రశ్న.

నక్సలైట్లతో పోరే సామర్థ్యం తమకు లేదని ప్రభుత్వ నేతల్లో భీతుల్ని పెర్చడమే ఈ పిలుపుకు ఒక కారణం కావచ్చు. మాధవరెడ్డి హత్య రాజకీయ వాదులలో; మరీ ముఖ్యంగా తెలుగుదేశం మంత్రులు, ఎమ్మెల్యేలలో భయానక వాతావరణం సృష్టించింది. ఎవరికీ ఎక్కడా భద్రత లేదన్న భీతితో వణికి పోతున్నారు. తెలంగాణా

తారువ 12వ పేజీలో

మున్సిపల్ రచ్చల భారతంలో 'శకునిమామ' సోమిరెడ్డి

నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మళ్లీ విధిన పడింది. ఇర్లమంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి రమేష్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంత్రులలో రమేష్‌రెడ్డికి తగాదా కొత్తకాదు. తెలుగుదేశం పార్టీలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పరసా రత్నం మొదలు ప్రభాకరరెడ్డి వరకు రమేష్‌రెడ్డి తగాదా పెట్టుకోని మంత్రి లేరు. అట్లు పట్టుకొని విధిన పడని సందర్భం లేదు. నెల్లూరు తన జాగీరారని, తాను తప్ప వేరే నాయకుడు ఎవ్వరూ రాజకీయంగా ఎదగకూడదన్న రమేష్‌రెడ్డి దురాశే ఈ

మున్సిపల్ ఛైర్ పర్సన్ స్థానాన్ని కూడా టిక్కెట్లు ఇవ్వకుండా కొన్సిలర్ అభ్యర్థులకు నేరుగా డబ్బులు పంపిణీ చేశారన్నది రమేష్‌రెడ్డి ఆగ్రహానికి మరో కారణం. ఈ విధంగా చిలికి, చిలికి గాలివానగా మారిన వ్యవహారం, అనూరాధ గెలుపు తర్వాత మరింత ముదిరి పాకాన పడింది. మంత్రి నెల్లూరులో పాల్గొనే కార్యక్రమాలకు తన భార్య అనూరాధను వారు కావద్దని రమేష్‌రెడ్డి ఆదేశించారు. మర్యాద పూర్వకంగా కూడా మంత్రిని కలుసుకోనేందుకు లేదని చెప్పేశారు. తన వర్గాలతో సంప్రదించి మంత్రి ఆదాల టిక్కెట్లు ఇచ్చారు. ఆ తర్వాత, మంత్రి తన ద్వారా కాకుండా కొన్సిలర్ అభ్యర్థులకు

వార్డు ముఖన ఉన్నాసే పరిస్థితికి దిగజారింది. తాజా పరిణామాల్లో మంత్రి ఆదాలను మున్సిపల్ కమిషనర్ కలుసుకోవడం రమేష్‌రెడ్డి కోపానికి కారణమైంది. కొన్సిల్ వ్యవహారాల్లో రమేష్‌రెడ్డి జోక్యం చేసుకొంటున్నారని, అధికారులను, నిబ్బందిని మందలిస్తున్నారని బదిలీలకు తమను వత్తిడి చేస్తున్నారని కమిషనర్ మంత్రికి ఫిర్యాదు చేసినట్టున్నారు. కొన్సిల్ వ్యవహారాల్లో, పరిపాలనలో ఛైర్‌పర్సన్ అనూరాధ తప్ప, రమేష్‌రెడ్డి జోక్యం చేసుకొనేందుకు వీలు లేదని ఈ విషయమై ముఖ్యమంత్రి కూడా స్పష్టంగా చెప్పారని మంత్రి, కమిషనర్‌కు

అయనతో మాట్లాడాల్సిన పనిలేదని కూడా చెప్పారట. మంత్రి ఆదాలతో రమేష్‌రెడ్డి కయ్యానికి వెనుక అందరికీ అర్థం కాని మరోకారణం ఉంది. ఎన్నికల్లో తన భార్య గెలుపునకు సహకరించిన వైటి. నాయుడిని రాజకీయంగా పక్కకు తప్పించాలన్నది రమేష్‌రెడ్డి పోరాటం వెనుక దాగిన అసలు రహస్యం. పార్టీలో ప్రజల్లో తనతో సమానంగా బలవంతుడైన వైటిని, ఎదగనీయకూడదన్నది రమేష్ భావన. దీన్ని దృష్టిలో పెట్టుకొనే, తన మనసులో మాట బయటకు పొక్కనీయకుండా రమేష్‌రెడ్డి ఆదాలను, పార్టీ

ఆదాల, రమేష్‌లను భ్రష్టు పట్టించడమే ధ్యేయం

రమేష్‌కు వై.టి. ఫీవర్

అనూరాధ రాజీనామాస్త్రం అధిష్టానవర్గం ఆగ్రహం

తగాదాలకు మూల కారణమవుతోంది. రమేష్‌రెడ్డి వైఖరికి విసిగిపోయే ఆయనను దూరంగా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఎగొట్టేందుకు నెల్లూరును తనంత తానుగా బిజెపికి ఇచ్చేశారు. ఆ తర్వాత కొంతకాలం నెల్లూరు పార్టీ ఇన్‌ఛార్జిగా గోపాలకృష్ణయ్య చౌదరిని నియమించారు.

పందారం మంచే ఈ వివాదానికి బీజం పడింది. టౌన్‌లోని 44వార్డులు తాను సూచించిన వారికి టిక్కెట్లు ఇవ్వాలన్నది రమేష్‌రెడ్డి పంతం. కానీ పార్టీ నాయకత్వం మాత్రం, కొన్సిలర్ టిక్కెట్ల పంపిణీలో రమేష్‌రెడ్డి జోక్యాన్ని అనుమతించవద్దని చెప్పడంతో, ఒకటి రెండు వేట్ల మినహా, మిగిలిన అన్ని స్థానాల్లో టౌన్‌లోని వివిధ

ఆనుచరుల వద్ద మంత్రిని అసభ్యపద కాలంతో దూషిస్తున్నారు. మంత్రి వర్గీయులు కూడా అంతే స్థాయిలో దూషణల పర్వానికి దిగారు. దీంతో నెల్లూరు మున్సిపల్ కొన్సిల్‌లో గజ్జునేళ్లతో తెలుగుదేశం రాజకీయాలు అలబరితనంగా మారిపోయాయి. మొదటి కొన్సిల్ సమావేశం జరగకముందే, తెలుగు దేశం భ్రష్టుపట్టి పోయింది. ఓటు వేసిన

చెప్పడంతో రమేష్‌రెడ్డి అగ్గిమీద గుగ్గిల మయ్యారు. అంతకు ముందు రోజే, కొన్సిల్ హాల్‌లో జరిగిన ఇష్టాగోష్టి సమావేశంలో రమేష్‌రెడ్డి, కమిషనర్‌ను ఒక విషయమై నిలదీయడంతో కమిషనర్ 'మున్సిపల్ వ్యవహారాల్లో నీకేం సంబంధం' అంటూ రమేష్ రెడ్డిపై చిందులు తొక్కి బయటకు వచ్చేశారు. ఈ వ్యవహారం ఇలా కొనసాగుతుండగానే నెల్లూరు తెలుగుదేశం పార్టీకి రమేష్‌రెడ్డి ఇన్‌ఛార్జి కాదని, ఎన్నికల ప్రచారం వరకు మాత్రమే ఆయనకు బాధ్యతలు అప్పచెప్పామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కంభం విజయరామిరెడ్డి చేసిన ప్రకటన రమేష్‌రెడ్డిలో ప్రకంపనలు రేపింది. ఒక పథకం ప్రకారం పార్టీ క్రియాశీలక రాజకీయాల నుంచి తనను తప్పిస్తున్నారన్న భయం పట్టుకుంది. దీని వెనుక ఆదాల హస్తం ఉందన్న అనుమానం వేటు వేసుకుంది. మంత్రి ఆదాలను బెదిరించే, భయపెట్టే నెల్లూరు రాజకీయాల్లో జోక్యం చేసుకోనీయకుండా చేసేందుకు రమేష్‌రెడ్డి తాజాగా తన భార్య చేత 'రాజీనామా' అస్త్రం ప్రయోగించారు. మంత్రి ఆదాల వల్ల ఆయన వర్గీయుల రాజకీయాల వల్ల తన భార్య తీవ్ర మనోవేదనకు గురైందని, ఇందుకు నిరసనగా ముఖ్యమంత్రికి రాజీనామా ఇస్తుందని పత్రికలకు ఉప్పందించారు. దీంతో వ్యవహారాన్ని పంచలనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహార శైలి తెలుగుదేశం పార్టీ నాయకుల్లో రమేష్‌రెడ్డి కంటే బాగా తెలిసిన వారు లేరు. తన మీద ఆయనకు సదభిప్రాయం లేదని తెలుసు. రాజీనామా కాగితంతో పాటే అనలుకే ఎనరు పెదతారని కూడా తెలుసు. అనూరాధకు మద్దతుగా చంద్రబాబు నాయుడు నెల్లూరులో చేసిన ఎన్నికల ప్రసంగంలోనే రమేష్‌రెడ్డిపై ఆయన అసహన వైఖరి బయటపడింది. రాష్ట్రంలో 32 మంది మహిళా అభ్యర్థులు ఛైర్మన్‌లుగాపోటి చేస్తుంటే, గెలిచిన తర్వాత భర్తలే తెరిగితే వెడ్డేరు వస్తుందని, చంద్రబాబు నాయుడు, నెల్లూరులో మాత్రమే చెప్పడమే ఇందుకు కారణం. అందువల్ల తెలిసి, తెలిసీ ఉన్న ఫలని పొగొట్టుకొనేందుకు రమేష్‌రెడ్డి 'రాజీనామా' అస్త్రాన్ని నిజం చేస్తారను కోవడం భ్రమే. పత్రికల్లో వచ్చిన ఈ వార్తలపై హైదరాబాద్‌లోని పార్టీ నాయకత్వం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొన్నింది. రమేష్ వైఖరిపై అయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారట. ఈ విషయం

నాయకత్వాన్ని బెదిరించే ప్రయత్నాలు చేస్తున్నారన్నది వాస్తవం. అనూరాధ గెలిచిన మరుసటి రోజు నుంచే, రమేష్‌రెడ్డి, వైటి నాయుడు అనూరాధకు వ్యతిరేకంగా పని చేశారని ప్రచారం ప్రారంభించినా దీన్ని ఎవరూ నమ్మలేదు. ఎన్నికల్లో వైటి అవసరం తీరిపోయింది. కాబట్టి పాగాపెట్టి బయటకు పంపాలన్న ప్రయత్నాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. 4, 5, 6 వార్డుల్లో వైటి అభ్యర్థులుగా గెలిచిన కొన్సిలర్‌లకు వల వేసి విపలమై, ఆ వార్డుల్లో ఇండిపెండెంట్‌లుగా పోటి చేసి ఓడిపోయిన తన స్వంత మనుషుల్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయమై వైటి వర్గానికి చెందిన కొన్సిలర్లకు, రమేష్ రెడ్డికి కూడా గౌరవ భంగి పరిస్థితి వొక్కాలు పట్టుకొనే వరకు దిగజారింది.

ఆదాలతో రమేష్‌రెడ్డి జరుపుతున్న పోరాటానికి మద్దతుగా, విధేయుడైన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దానటగా నిలిచారు. తన వర్గీయులుగా ముద్ర పడ్డ ఇద్దరు కొన్సిలర్లు, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, వెంకటస్వామి నాయుడులను ఆదాల వర్గకు చెర్చి, వారిలేని విల్లుతో ఆదాలపై పోరుకు రమేష్‌రెడ్డి వద్దకు చేరాడు. ఇద్దరి మధ్య జరిగే సమరంలో భారతంలో శకుని మామ పాత్రను మేకప్ లేకుండానే అద్భుతంగా పోషిస్తున్నారు. ఒక దెబ్బకు రెండు పిట్టలన్న సామెతగా గతంలో తనను రాజకీయంగా చావదిన యేమిరెడ్డిని, వర్తమానంలో తనకు ప్రబల విరోధిగా ఉన్న ఆదాలను గబ్బు పట్టించాలని బహు నేర్పుగా వ్యూహ రచన చేస్తున్నారు. రమేష్‌రెడ్డి ఆటకాన్ని వినాశనానికి వారు కొంటున్నారు. ఇందులో భాగంగానే వైస్ ఛైర్మన్, పదవిని బిజెపికి ఇవ్వమని పార్టీ నాయకత్వం వద్ద సిపార్సు చేశారని తెలిసింది.


రమేష్‌రెడ్డి ఆదాల ప్రభాకరరెడ్డి మధ్య జరిగే పోరులో వైస్ ఛైర్మన్ పదవికి తెలుగు దేశం అభ్యర్థిని ఎంపిక చేస్తే, ఓడిపోవడం ఖాయమని అందువల్ల వైస్ స్థానం బిజెపికి ఇవ్వమని ఎమ్మెల్యే ప్రభాకరరెడ్డి ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారట. తాను మాత్రం రమేష్‌తో ఉంటూ, ఆదాలను వ్యతిరేకిస్తూ, అనుచరులను ఆదాల వైపు పంపి యేమి చెప్పుతీయమని దివాలా రాజకీయం చేస్తున్నారు.

అప్పీలుకు అవకాశంలేని నూతన సి.పి.సి. సవరణలు

గతవారం తరువాయి

నూతన న్యాయ చట్టంలో న్యాయవాదులకు తీవ్ర అభ్యంతరకరమే కాక, న్యాయం కోరే వారికి నష్టం కల్గించే మరొక కీలక అంశం - హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చే తీర్పుపై డివిజన్ బెంచ్‌కి అప్పీలు చేసుకొనే అవకాశం లేకుండా చేయడం; కొన్ని చేల కేసులలో సింగిల్ జడ్జి తీర్పుకు భిన్నంగా హైకోర్టు డివిజన్ బెంచ్‌లు తమ నిర్ణయాలు ప్రకటించడం తెలిసిన సంగతే! సాధారణ ప్రజలు హైకోర్టు వరకు రావడమే పెద్ద ప్రయత్నం, అటువంటిది సింగిల్ జడ్జి నిర్ణయంపై తదుపరి విచారణకు అందరూ సుప్రీం కోర్టు వరకు వెళ్లాలనడం అన్యాయం. పేదవారికే కాదు - ఒక మోస్తరు సంపన్నులకూ సుప్రీంకోర్టు అందుబాటులో వుండదు. ఢిల్లీకి వెళ్లి, తెలియని భాషతో న్యాయవాదులతో మాట్లాడి కేసు విచారింప చేసుకోవడం ఎంత కష్టం? అంత దూరం వెళ్లలేని వారందరూ తొలి తీర్పుతోనే నిరాశ పడ్డుకోవలసి వస్తుంది. ఇది ఏక పక్ష నిర్ణయాన్ని సమర్థించడంతో సమానం.

దేశంలోని కోర్టులలో ఏదేశ న్యాయవాదులను అనుమతించడం మరొక తప్పుడు నిర్ణయం. అమెరికా వంటి దేశాలలో న్యాయవాదవృత్తి సైతం కార్పొరేట్ పరిశ్రమ వలెనడుస్తుంది. బిలియన్ల డాలర్ల రాబడి కల్గిన సంస్థలున్నాయి అక్కడ. ఆ యస్థానాల పట్ల, న్యాయసాధనపట్ల వారి దృక్పథమే వేరు. భారతదేశంలో మాత్రం న్యాయవాద వృత్తి వ్యక్తిగత ప్రతిభ ఆధారంగా నడుస్తుంది. జూనియర్ అడ్వకేట్లు తప్ప, న్యాయవాద సంస్థలలో వ్యాపార దోరణులు వుండవు. విడివిడి వ్యక్తులలో నడిచే వృత్తిలోకి సంస్థాపరమైన పోటిని ప్రవేశ పెట్టడం ధర్మం కాదు. అంతకంటే మించినది



మద్దాలి మల్లికార్జునరావు
సీనియర్ అడ్వకేటు

- ఆత్మగౌరవ సమస్య. అమెరికా కాని ఇతర అగ్రరాజ్యాలు కాని భారతీయ న్యాయ కళాశాలలు ఇచ్చే పట్టాలను గౌరవించరు. ఇండియాలో ఎంత ప్రఖ్యాత న్యాయవాది అయినా సరే, అమెరికా కోర్టులలో వాదించడానికి అనుమతించరు. అట్లా వాదించాలంటే అయా దేశాలలో మళ్లీ న్యాయశాస్త్రం అభ్యసించి, పట్టా తీసుకొని మరీ కోర్టుకు వెళ్లాలి. మన న్యాయవాదులను వారు అనుమతించ నప్పుడు వారిని మనం ఎందుకు ఆహ్వానించాలి? న్యాయవాదులందరి ఆత్మ గౌరవం దెబ్బ తీసే నిర్ణయం ఇది.

మరొక మూర్ఖ అంశం - న్యాయవాదులు రెండేళ్లకొకసారి పరీక్షలు పాసు కావాలని నిర్భందించడం! ప్రపంచంలో ఏ సర్వీసు రంగంలోనూ ఇటువంటి నిబంధన లేదు. డాక్టర్లు, టీచర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, వంటి వారికెవరికీ లేని పరీక్షల నిబంధన న్యాయవాదులకు మాత్రం పెట్టడం న్యాయవాదులను అవమానించడానికి తప్ప, వేరే ప్రయోజనం లేదు - న్యాయవాద వృత్తి ప్రతిభతో, పరిశ్రమతో, మేధోసంపత్తితో రాణింపుకు వచ్చేది. న్యాయశాస్త్ర అధ్యయనం - కాలేజి స్థాయి వరకు - కేవలం ప్రాథమిక పరిజ్ఞానం కల్పించడానికి మాత్రమే. లా డిగ్రీ వున్నంత మాత్రాన అందరూ సక్సెస్‌ఫుల్ లాయర్లు కాలేరు. ఆ తర్వాత తమ మేధస్సుకు పదును పెట్టుకోగల్గిన వారికి మాత్రమే వృత్తిపర విజయం సిద్ధిస్తుంది. ఇది తెలిసీ నూతన చట్టంలో ఈ నిబంధన పెట్టడం న్యాయవాదులను అగౌరవ పరచడం మాత్రమే.

అట్లని ఈ చట్టంలో మార్పులన్నీ అవకతవకలకు ప్రతీకలుగా వున్నాయని

తొరువ 7వ పేజీలో

క్లింటన్ పరవశం!

భారతదేశంలో తన పర్యటనను మర్చిపోవడం అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తరం కావడం లేదు. అమెరికాకు వెళ్లి రెండు వారాలు గడుస్తున్నా ఆ స్మృతులు ఆయన వెన్నంటే నడుస్తున్నాయి. తన స్వదేశంలో తనను ఎవరు కలవడానికి వచ్చినా, తను ఏ కార్యక్రమంలో పాల్గొన్నా భారత దేశం గురించే మాట్లాడుతున్నాడు క్లింటన్! ప్రశంసల వర్షం కురిపిస్తున్నాడు. ఆయన్ను ఇంతగా పరవశం చేసిన అనుభవాలు రెండు - హైదరాబాద్‌లో ప్రభుత్వ సేవలు కంప్యూటర్ ద్వారా జరిపించడం; రాజస్థాన్‌లోని ఒక కుగ్రామంలో నిరుపేద మహిళలు స్వతంత్రంగా పాలసేకరణ కేంద్రం నిర్వహించడం! తాజ్ మహల్ అందాల కంటే, పెద్ద పులుల గాండ్రింపుల కంటే, చదువు సంధ్యలేని సగటు భారతీయ స్త్రీ తన పిల్లల పోషణకు తీసుకోవలసిన జాగ్రత్తలను కంప్యూటర్ ద్వారా తెలుసుకొంటున్న తీరు క్లింటన్‌ను ఆశ్చర్య పరిచింది; పరవశుడ్ని చేసింది.

భారతదేశం అంటే అమెరికా, ఐరోపా దేశాల ప్రజలకు అదొకరకమైన చులకన భావం. దారిద్ర్య రేఖకు దిగువన నివసించే ప్రపంచ జనాభాలో ఒకటింట మూడవ వంతు మంది భారతీయులు కావడమే అందుకు కారణం. భారతీయుల తలసరి ఆదాయం కేవలం రు19800లు; అమెరికన్ల తలసరి ఆదాయం రు.13 లక్షలకు పైమాటే! జీవన ప్రమాణాలలో ఇంతటి అధమ స్థాయిలో వున్న దేశంలో ప్రజల జీవన శైలి ఇంతగా ఆధునీకరింపబడడం వారికి ఆశ్చర్యదాయకమే కదా? భారతదేశం అంటే - ఎటు చూచినా తాండవించే దారిద్ర్యం, మురికివాడలు, రోడ్లపై పశువుల సంచారం... వంటి దృశ్యాలే మనసులో మెదలుతాయి వారికి. ఆ అభిప్రాయంతోనే క్లింటన్ ఇండియాకు వచ్చారు. కాని ఆయనకిక్కడ భిన్న వాతావరణం ఎదురైంది. పేదరికం ఒక సమస్యగా పీడిస్తున్నప్పటికీ భారతదేశం వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధి, ప్రజల ఆలోచనా రీతులలో వచ్చిన మార్పు, కంప్యూటర్ల విప్లవం గ్రామీణ జనం బ్రతుకులకు చేరువైన తీరు క్లింటన్‌ను ముగ్ధుడ్ని చేశాయి. భారతీయులు తన పట్ల ప్రదర్శించిన ప్రేమాదరణలు, ఆయన్ను వివశుడ్ని చేశాయి. అందువల్లే ఆయన తిరిగి అమెరికాకు వెళ్లిపోయినా వాటిని మర్చిపోలేక పోతున్నారు. పదే పదే ఆ సంఘటనలను కలవరిస్తున్నారు.

అమెరికన్ అధ్యక్షుడ్ని అంతగా ఆనంద పరవశుడ్ని చేయగల్గడం భారతదేశం భవిష్యత్తుకు శుభ సూచకం. మారుతున్న ప్రపంచ రాజకీయ పరిణామాలలో అమెరికా వహించబోతున్న కీలక పాత్ర ఎటువంటిదో అందరికీ తెలిసిందే. రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక, ఆయుధ, సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో అమెరికా మాటే వేద వాక్కుగా చలామణి కావడం తథ్యం. ఎవరైనా, ఎంత పెద్ద దేశమైనా వారి ఆదేశం శిరసావహించక తప్పని పరిస్థితి. ప్రచ్ఛన్న యుద్ధం రోజులలో రష్యాతో మన సాన్నిహిత్యం వల్ల అమెరికాతో మన సంబంధాలు సక్రమంగా లేవు. అమెరికన్ విదేశాంగ విధానంలో ఇండియాకు ఎప్పుడు ప్రాధాన్యత లభించలేదు. పైపెచ్చు వారు మనల్ని శత్రువులుగా పరిగణించడం అలవాటై పోయింది. ఈ నేపథ్యంలో అమెరికన్ అధ్యక్షుడు ఇండియా పట్ల తన ప్రజలకు సంతోషించ దగిన పరిణామం. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం, మేధో సంపత్తి కల్గిన మానవ వనరులతో రానున్న పదేళ్లలో బలీయమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి భారత దేశం చేస్తున్న కృషికి ఈ పరిణామం ఎంతో దోహదం చేస్తుంది.

క్లింటన్ ప్రశంసలను, వ్యాఖ్యలను సమయోచితంగా, వినియోగించుకోవడం భారత ప్రభుత్వ కర్తవ్యం. ప్రభుత్వ పరంగా కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టి ప్రచారం జరిపినా - క్లింటన్ ప్రశంసల ద్వారా కల్గే ప్రభావం మనం సాధించలేము. ఒక్క అమెరికాయే కాదు - యావత్ అభివృద్ధి చెం

జమీన్‌రైతు

దిన దేశాల ప్రజలలో క్లింటన్ వ్యాఖ్యలు భారతదేశం పట్ల సదభిప్రాయం కల్గిస్తున్నాయి. దీన్ని సక్రమంగా వాడుకోగల్గితే టూరిజం పరిశ్రమను ఎంతో బాగా అభివృద్ధి చేసుకోవచ్చు; విదేశీ పారిశ్రామిక వేత్తలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు తగిన వాతావరణం సృష్టించవచ్చు. అంతకంటే అధికంగా భారతదేశాన్ని ఇరకాటంలో పెడుతున్న సిటిబిటి ఒప్పందం, కాశ్మీర్ సమస్య, పాకిస్తాన్‌తో సంబంధాలు వంటి వాటిపై అమెరికా తోపాటు, తతిమా పాశ్చాత్య దేశాల సహకారం అందుకోవచ్చు. కేంద్ర విదేశాంగ విభాగం, వివిధ దేశాలలో వున్న మన దౌత్య ప్రతినిధులూ ఎంతో చొరవ చూపవలసిన సమయమిది. ఇటువంటి అవకాశాలు ఎప్పుడో తప్ప లభించవు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని, హైదరాబాదు నగరాన్ని క్లింటన్‌పదే పదే ప్రస్తావించి, మెచ్చుకోవడం ఆంధ్రులందరికీ ఆనంద దాయకం. రాష్ట్ర భవిష్యత్తుపై క్లింటన్ ప్రశంసల ప్రభావం అపారంగా వుండబోతుంది. చంద్ర బాబుతో రాజకీయంగా విభేధించే వారు సైతం ఈ విషయంలో ఆయన్ను మెచ్చుకొని తీరాలి. క్లింటన్‌ను హైదరాబాదుకు రప్పించడానికి చంద్రబాబు ఎంతో శ్రమ పడ్డారు. ఎందరి ద్వారానో వొత్తిడి చేయించారు. ఆంధ్రప్రదేశ్‌లో కంప్యూటర్ల పరంగా జరుగుతున్న అభివృద్ధిని క్లింటన్‌కు వివరించడానికి శాయ శక్తులా ప్రయత్నించాడు. ఆ కృషి సత్ఫలితాలనిచ్చింది. దీనివల్ల చంద్రబాబు ప్రతిష్టతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు కీర్తి సమకూరడం ఖాయం. అది రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ఉపకారం!

* * *

జమీన్‌రైతు

7.4.50

వెల: 0-2-0 పేజీలు: 12

జెసి. కొండయ్య రాజీనామా

నెల్లూరు జిల్లాలో ప్రముఖ కమ్యూనిస్ట్, అండర్ గ్రౌండులో వుంటున్న శ్రీ జెసి. కొండయ్య కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యిచ్చారని నమ్మకమైన వార్త.

కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతం అనుసరిస్తున్న హింసా విధానం ఆత్మవినాశకరమైనదనే అభిప్రాయంతో, అరాచకాన్ని రేకెత్తించే ఆ పార్టీలో వుండడం అగౌరవమని అభిప్రాయపడుతూ తన రాజీనామా లేఖను ఫిబ్రవరి ఆఖరులోనే కమ్యూనిస్టు పార్టీకి పంపాడట.

కొండయ్య రాజీనామాతో జిల్లాలోని కమ్యూనిస్టు పార్టీలో రెండు విభిన్న వర్గాలేర్పడినవి. కొండయ్య స్వంత తాలూకా ఆత్మకూరులోనే రెండు పెద్ద చీలికలేర్పడినవి. కొండయ్య వ్యతిరేక గ్రూపుకు, అండర్ గ్రౌండులో వుంటున్న బస్వారెడ్డి శంకరయ్య నాయకుడని, కొండయ్య రాజీనామా చేసిన తర్వాత అతని మీద దుష్ప్రచారం జేస్తూ, అతనిని పార్టీ నుండి వెళ్లగొట్టామని గూడా ప్రచారం జేస్తున్నారని అనుకొంటున్నారు.

కొండయ్య రాజీనామాకు రాజకీయ కారణం కంటె అతని స్వంత పరిస్థితులే కారణమై వుంటవని ఒక రాజకీయ పెద్ద అభిప్రాయం. ఇటీవల ఆత్మకూరు తాలూకా అడవిలో రక్త పింజరు కరవడం, చావుదప్పి కన్ను లొట్టబోయిన విధంగా ప్రాణాపాయం నుండి బయటపడడం. అప్పటి నుండి ఆరోగ్యం బొత్తిగా బాగాలేక పోవడం. ఇంటి దగ్గర వున్న ఆస్తి గూడా ప్రభుత్వం స్వాధీనపరచుకొంటుందేమోననే భయం. మరొక సంసారపు గొడవ - ముఖ్యంగా యీ మూడు ఏకమై, అండర్ గ్రౌండులో వున్న దానివల్ల సాధించేదేమీ లేదనే నిస్పృహ ప్రబలి రాజీనామా యిచ్చాడని గూడా కొందరిభిప్రాయం.

50 ఏళ్లక్రితం ఈ వారం

ఏది ఎట్టయినా రాజీనామా యిచ్చిందేమో ఖాయం. ఇతనితో గూడా మరి కొందరు గూడా రాజీనామా యిచ్చారని, యితడి సోదరుడు మాత్రం యింకా యితనితో ఏకీభవించడము లేదని గూడా వదంతిగా వుంది.

లోకాభిరామాయణం

పాక్ ప్రధాని, భారత ప్రధాని కలిసి సాగించే ఢిల్లీ చర్చల మూలంగా దేశమంతటా శాంతి నెలకొనగలిగితే శుభం. పాకిస్తాన్, భారత రాజ్యాలకు మధ్య 'యుద్ధం వద్దు' అనే ప్రమాణాన్ని

తరువ 10వ పేజీలో

జనవాణి

నేతలకు విద్యుత్ 'షోకు' - ప్రజలకు 'షాక్'!

సామాన్యులకో నీతి, రాజకీయ నాయకులకోనీతి వుంటుందని ప్రజాప్రతి నిధుల పేరుక పోయిన విద్యుత్ బకాయిలను చూస్తుంటే తెలుస్తుంది. అందరికీ నీతులు చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలోని తన వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ బిల్లులు కట్టడం లేదు. రాష్ట్రంలో మరో 52 మంది ప్రజాప్రతినిధులు, 10లక్షల మేర విద్యుత్ ఛార్జీలు అధికారికంగా బకాయి పడ్డారు. సామాన్యుడు అరవై రూపాయలు బకాయి పడితే పక్క నెలలోనే ఫీజు పీకేసి కరెంటు లేకుండా చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు లక్షలాది రూపాయలు బకాయి పడేవరకు, చట్టపరంగా బకాయిల వసూలుకు ఎందుకు తొందరపడలేదు? అధికార యంత్రాంగంలో పేరుకపోయిన అలసత్వానికి, ద్వంద్వనీతికి ఇది పరాకాష్ట. పైగా ముఖ్యమంత్రి గారు శాసన సభలో వేసారు. వేలాది మంది రాజకీయ నాయకులు విద్యుత్ బకాయి లున్నారని ప్రకటించారు. మరి చట్టపరంగా వసూలుకు వున్న అడ్డంకులేమిటో? ప్రజలు, పాలకులు వేరు వేరు అనుకొంటే అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు.

నెల్లూరు — పి. కాత్యాయని

నిరుద్యోగులసంగతేమిటి?

దేశంలో నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరిగి పోతుంది. ఏటా కొన్ని కోట్ల మందికి ఉపాధి కల్పించ బోతున్నాయంటూ బడ్జెట్‌లో పేర్కొంటారు. మరి ఆ ఉపాధి ఏమిటో తెలియనే తెలియదు. బి.ఎ., బికాం., బిఎస్సీ, ఇంజనీరింగ్ డిగ్రీలు చేసిన వారికి ఏ మాత్రం ఉద్యోగాలే దొరకడం లేదు. నిరుద్యోగ సమస్య ఇవాల్టి సమస్యకాదు. ఎన్నో ఏళ్లుగా వున్నదేనని నిర్లక్ష్యం చేయడం వల్లే సమాజంలో రకాల అరాచకాలు ప్రబలిపోతున్నాయి. ఆర్థిక నిపుణులు, రాజకీయ నిపుణులు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన మార్గాలను ఆలోచించక పోతే యువత గమనమే మారిపోతుంది.

నెల్లూరు — కె.వి. సురేష్

సైన్యం ఒక్కటే పరిష్కారం కాదు

జమ్మూకాశ్మీర్ అంశాన్ని సైన్యానికి అప్పగించడం కాక, వాస్తవ పరిస్థితిని మెరుగుపర్చడానికి అక్కడి ప్రజలలో కేంద్ర పాలకులపై మరింత విశ్వాసం పెంపొందించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర క్యాబినెట్‌లో కాశ్మీర్ సమస్యపట్ల మరింత అవగాహన వున్నవారితో చర్చలు జరపడం, దేశంలోని మేధోవర్గాన్ని కాశ్మీర్‌కు పంపించి అక్కడి ప్రజల మనోబలాన్ని పెంచేందుకు కృషి చేయాల్సి వుంది. కాశ్మీర్ సమస్య అక్కడ సైనిక బలగాలను మోహరించడం వల్లకాక, అక్కడి ప్రజలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం వల్ల పరిష్కరించవచ్చు.

తరువ 10వ పేజీలో

ప్రతి కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతులు
రూ.2000/-కొనుగోలుపై "టైటాన్‌వాచ్"
రూ.1000/-కొనుగోలుపై "వాల్‌క్లాక్"
రూ.500/-కొనుగోలుపై "అలారంటైమ్‌పీస్"
మ్యారేజ్ సీజను సందర్భముగా లేటెస్ట్ డిజైన్లలో సూటింగ్స్ షర్టింగ్స్, శారీస్, జెంట్స్ రెడీమెడ్స్
VIMAL ®
ఉదయాంజలి
ఓన్లీ విమల్
ట్రంకురోడ్డు, నెల్లూరు. Ph: 320257

వీడియోల్లో బాబు `షో'-పనులు `స్లో'

ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ఒక ప్రహసనంగా తయారైంది. ఉత్తరంపురు ఉపన్యాసాలు తప్ప ముఖ్యమంత్రి నుంచి అధికారులకు అరిగే పనులకు సైసా నిధులు రావటం లేదు. జిల్లాలో ఎక్కడా మంచినీటి సమస్య ఎర్పడినా తక్షణం పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చెయ్యమని జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మిని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 3తేది వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారాయన. జిల్లాలో మంచినీటి సరఫరాను మెరుగు పర్చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. సేవ్ ది క్రాప్ పద్ధు క్రింద మంజూరైన 50లక్షలు, మంచినీటి పనుల అభివృద్ధికి మంజూరైన 2.50 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయమని కలెక్టర్, ముఖ్యమంత్రిని కోరారు. వీటి విషయమై ముఖ్యమంత్రి చూస్తామన్నారే తప్ప గట్టి హామీని కలెక్టర్‌కు ఇవ్వలేక పోయారు. అత్యవసర మనుకొన్న చోట నీటి సరఫరా చేసేందుకు వాహనాలు, మోటార్లు వాటి స్పేర్ పార్టులైన నట్లు, బోల్టులు కూడా అందుబాటులో వుంచుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఇటువంటి చిన్న చిన్న సలహాలు వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు, ముఖ్యమంత్రి ఇవ్వాలా చెప్పండి?

కాన్ఫరెన్స్ ప్రహసనం

ఆపరేషన్లకు పలు ప్రోత్సాహకాలు

నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల శిబిరంలో ఆపరేషన్లు చేయించుకొన్న మహిళలకు పలు ప్రోత్సాహకాలను జిల్లా యంత్రాంగం అందిస్తుంది. ఏప్రిల్ 20తేది వరకు 8వేల ఆపరేషన్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్న యంత్రాంగం ప్రభుత్వం తరపున వెయ్యి రూపాయల ప్రోత్సాహకంగా అందిస్తుంది. దీనికి తోడు నెల్లూరు



నెల్లూరు, వేదాయపాళెంలో పికాసో పెయింటింగ్ స్కూలకు ప్రారంభోత్సవం చేస్తున్న నెల్లూరు మునిసిపిల్ ఛేర్మన్ శ్రీమతి అనూరాధ. ప్రక్కన తాళ్ళపాక రమేష్‌రెడ్డి, స్కూల్ డైరక్టర్ ప్రసాద్ వున్నారు.

డబ్బులులేని నెల్లూరు మున్సిపాలిటీకి సమస్యల జబ్బు

మునిసిపాలిటి ఆర్థిక సంక్షోభంలో వుందనే సాకుతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మునిసిపల్ ఛేర్మన్ తాళ్ళపాక అనూరాధ ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తే పరిపాలన అధోగతి పాలవ్వక తప్పదనాలి. అనూరాధ మునిసిపల్ పగ్గాలు చేపట్టింది మొదలు మునిసిపల్ ఆర్థిక పరిపుష్టిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రికరిస్తానన్నారు. ఏదైన ప్రత్యేక నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే తప్ప అరునెల్లో మునిసిపల్ ఆర్థిక పరిస్థితి మెరుగు పడదు. లేకుంటే కొన్ని ప్రయోగాత్మకమైన చర్యలను మునిసిపల్ ఛేర్మన్ చేపట్టాల్సి వుంది. కాని అనూరాధ, భర్త చాటు భార్య కావటంతో ఆమె పరిపాలన తీరును ఆసించినంత వేగంగా వుంటుందా అనే సందేహాలు కూడా తలెత్తుతున్నాయి. ఇప్పటికే మునిసిపల్ వ్యవహారాల్లో రమేష్‌రెడ్డి జోక్యం చేసుకొని తమను దబాయిస్తున్నారని అధికారులు బహిరంగంగా చెబుతున్నారు.



నెల్లూరులోని మైథిలి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ 9వ వార్షికోత్సవం సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు.

ఛేర్మన్ ఆర్థిక సమస్యలపై దృష్టి నిలిపే ముందు, నిత్యం ప్రజలెదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి కేంద్రీకరించాల్సి వుంది. మునిసిపల్ 14 శానిటరీ విభాగాల్లో పని చేస్తున్న రరిదాపులు 1200 మంది శానిటరీ సిబ్బంది పని తీరు మందగించింది. దీనివల్ల ఏ వీధి చూసినా ఎమున్నది గర్వకారణమన్నట్లు చెత్త కుప్పలు, రోడ్డపై పొంగి ప్రవహిస్తున్న మురుగు కాల్వల నీళ్లుంటున్నాయి. వారానికి రెండు రోజుల పాటు కూడా సిబ్బంది తమ విధిని నిర్వహించడం లేదు. దీనికి కారణాలేమిటో తెలియడం లేదు. హరనాథపురం వంటి ప్రాంతాల్లో ఇళ్లలోని చెత్తను ప్రతిదినం ప్రైవేట్ వ్యక్తులే తీసుకొని వెళ్తు నెలనెలా కొంత మొత్తాన్ని తీసుకొంటున్నారు. కాల్వలు సరిగ్గా శుభ్రపర చక పోవడం వల్ల దోమలకవి ఉత్పత్తి కేంద్రాలయ్యాయి. దోమలను తరిమేస్తామని ప్రచారంలో వున్న కాయిల్స్‌ను వాడని ఇల్లు నెల్లూరులో ఏదైనా వుందంటే ఆశ్చర్యపోవాలి. ప్రైవేట్ కాంట్రాక్టర్లు చెత్త ఎత్తే విషయంలో విఫలమైన నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు అదనపు సిబ్బందిని ఏ విధంగా నియమింప చేయాలనే విషయంపై ఛేర్మన్ దృష్టి కేంద్రీకరించాల్సి వుంది. మునిసిపాలిటి ఫినాయిల్, సున్నం, వీధులూడ్చే చీపుర్లు కొన్ని కాంట్రాక్టర్లకు కోటి రూపాయల మేర చెల్లించాల్సి వుంది. అవి చెల్లించే వరకు మురుగు కాల్వల ప్రక్కన సున్నం, ఫినాయిల్ చల్లే సిబ్బంది లేదు. టౌన్‌లోని 44 వార్డుల్లో 50శాతానికి పైగా వీధిదీపాలు కాలిపోయి వున్నాయి. గత మూడు నెలలుగా వీటి స్థానే కొత్త వాటిని వేసే ప్రయత్నం మునిసిపాలిటి చేయలేదు. ఎండలు ముదిరింది మొదలు ప్రతి దినం టౌన్‌లోని ఏదో ఒక మంచినీటి పథకం వద్ద సాంకేతిక లోపం ఏర్పడి నీటి సరఫరా జరగడం లేదు. అత్యవసరమైన ఈ పనులు చేయించను ఇంజనీరింగ్ విభాగం అష్టసాపాలు పరుతుంది. జీతాలు తీసుకొనే రోజు మినహాయించి మిగతా రోజుల్లో అసలు సీట్లలో కూర్చోక పోవడం నెల్లూరు మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖాధికారుల ప్రత్యేకత. ఇంటి పన్నులు సంవత్సరానికి 3.20 కోట్లు వసూలు చేయాల్సి వున్నా బిల్ కలెక్టర్లు ఈ యేడాది కేవలం 2.50 కోట్లు వసూలు చేస్తే అతిగొప్పుడే లేదు. ఇళ్లపన్నుల వసూళ్లు ఎప్పటికప్పుడు మునిసిపల్ ఆఫీసులో పట్టుబడటం లేదు. సామాన్యులపై మాత్రం వీరు తమ ప్రతాపం చూపిస్తుంటారు. ఫై శాఖలన్నింటిని సమన్వయ పరచి ఛేర్మన్ దారికి తెస్తే పురపాలన మెరుగు పడడంతోపాటు ఆర్థిక సమస్యలను కొంత మేర అధిగమించే అవకాశం దొరుకుతుందనాలి. చూడాలి మరి.... ఛేర్మన్ ఏం చేస్తారో?

30 కోట్ల రుణభారం అనూరాధకు అయోమయం

మునిసిపల్ వివాహ కొరతన్నీ ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇప్పటికే మునిసిపాలిటి 30కోట్ల రూపాయల మేర వివిధ అప్పులు చెల్లించాల్సి వున్నందున ఆర్థిక వ్యవహారంతో కూడిన ప్రతి పనిపై ఆరు నెలల పాటు మారిటోరియం విధిస్తున్నట్లు స్వయంగా ప్రకటించారామె. ఈ ఆరు నెలల పాటు

బోగస్ కార్డులకు కూపన్ల రక్ష

చౌక ధరల దుకాణాల ద్వారా పోసే కిరోసిన్‌కు రెవెన్యూ అధికారులు ఇస్తున్న కూపన్ల వల్ల నిజమైన వినియోగదారులు నష్టపోతున్నారు. నెల్లూరుటౌన్‌లో 150కి పైగా వున్న రేషన్ షాపుల పరిధిలోని వినియోగదారులకు ఏ మాత్రం అందుబాటులో లేని, దూరంగా వుండే ఎమ్మార్వో కార్యాలయంలో వీటి పంపిణీకి ఏర్పాట్లు చేయడం వల్ల, ఐదారు రోజుల మించి వీటిని ఇవ్వక పోవడం వల్ల వినియోగదారులకు అవ్యాయం జరుగుతుంది. రేషన్ షాపుల ద్వారా ఇచ్చే సరకులను తగ్గించేసే ఎత్తుగడతో ప్రభుత్వం రూపొందించిన ఈ కూపన్ల పంపిణీ వల్ల ప్రభుత్వం కొంతమేర, బోగస్ కార్డులున్న డీలర్లు బాగా లాభపడుతున్నారు. జిల్లాలో 6లక్షలా 31వేల 244 రేషన్ కార్డులుండగా వీటిలో 4లక్షలా 74వేల 77 మందికి తెల్లకార్డులు, లక్షా 57వేల 107 మందికి గులాబీ రంగు కార్డులున్నాయి. ఏ రంగు కార్డులున్నా గతంలో 8లీటర్ల కిరోసిన్ పోసేవారు. కూపన్ల పద్ధతి ప్రవేశపెట్టి గ్యాస్ సిలిండర్లు వున్న వారికి కిరోసిన్‌ను పోయడం మానేశారు. ఒక సిలిండర్ వున్నవారికి 3 లీటర్ల కిరోసిన్ మాత్రమే పోస్తున్నారు. సిలిండర్లు వున్నవారికి కోత విధించడం వల్ల నెల్లూరు టౌన్‌లో 2లక్షల లీటర్ల మేర కిరోసిన్ ప్రభుత్వానికి అదా అయ్యింది. టౌన్‌లో ప్రతి డీలర్లు తమ వద్ద ఖచ్చితంగావున్న 150 బోగస్ కార్డుల ద్వారా కిరోసిన్ కూపన్లు పొందడాన్ని రెవెన్యూ అధికారు ఏ మాత్రం నివారించలేక పోతున్నారు. డీలర్లే రెవెన్యూ ఆఫీసు మట్టు మట్టి కూపన్లు ఇచ్చే పెబ్బంతిని రకరకాలుగా ప్రలోభపెట్టి ఇప్పటి వరకు కూపన్ల పంపిణీ చేసిన 43 పాపుల వరకు పొందడం వాస్తవం. 99 అక్టోబర్‌లో పంపిణీ చేయాల్సిన ఈ కూపన్లను మార్చి నెలలో పంపిణీ చేయడం వల్ల ఈ ఐదు నెలల నుంచి డీలర్లు కిరోసిన్ ఇష్టమొచ్చినట్లు

నెల్లూరుసంగతులు

సమ్మర్ కాటన్, ఫ్యాన్సీ చీరలపై మెగా మిలీనియం ఆఫర్

అన్నిరకాల రెడీమేడ్ వస్త్రాలపై 20% నుంచి 50% డిస్కౌంట్

ప్రత్యేక ఆఫర్ పట్టుచీరలపై సొసైటీల వారి ప్రత్యేక ఆఫర్

మహిళా స్పెషల్ ప్రతి మంగళ, శుక్రవారం ఉదయం 10 గంటలనుంచి 12 గంటల వరకు అత్యంత తగ్గింపు ధరలకు అమ్మకం



వసుంధర, గాంధీటెక్స్, కలిప్సో, హైదరాబాద్ ప్రింట్స్, బెంగాలీ కాటన్, కోటా, ముంగా కోటా, కలకత్తా, కలకత్తా ఫ్యాన్సీ చీరలపై డిస్కౌంట్ రేట్లకన్నా అత్యంత తగ్గింపు ధరలు

చందన బ్రదర్స్

లెదర్ & జిప్స్ క్లాత్ వరల్డ్

మినర్వా సూపర్ మార్కెట్, జి.టి. రోడ్, నెల్లూరు

ఫోన్ నం. 323420

ALL MAJOR BANK CARDS ACCEPTED

Raji Ads, Nlr. Ph: 324110

5 లక్షల రోడ్డు 5 రోజులకే మాయం

ఐదు లక్షల రూపాయలు వెచ్చించి వేసిన రోడ్డు పని తనం బరంకేటి ఐదు రోజులకు బయటపడిన వైనమిది. సంగం మండలం పరమటి పాళెం పంచాయతీ మజరా గ్రామం పల్లిపాళానికి ముందాయి

సంగం మండలంలో అవినీతి రాజ్యం

జాతీయ రహదారి నుంచి 1.6 కిలోమీటర్లు పాగే రోడ్డును నిర్మించేందుకు కోవూరు ఎమ్మెల్యే 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ రోడ్డు పనిని కాంట్రాక్టర్ అత్యంత నాసిరకంగా చేయడంతో వేసిన వెంటనే కొత్త గ్రావెల్ బయటపడిపోయింది. నిధులు ఖర్చు చేసామని చెప్పి కాంట్రాక్టరు లాభాలు సమకూర్చే ప్రయత్నంలో భాగంగానే కేవలం 250 మంది గ్రామస్తులుండే పల్లి పాళెం గ్రామానికి ఎమ్మెల్యే మూడు వైపులుగా లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి మూడుసార్లు రోడ్డు వేయించారు. రాంపు దగ్గర నుంచి దొంగ తూము వరకు బీటీరోడ్ వుంది. ఈ రోడ్డుమ అభివృద్ధి పరుస్తున్నట్లు చెప్పి గతంలో ఎమ్మెల్యేనే 5 లక్షలు ఖర్చు పెట్టి రోడ్డు వేయించారు. ఈ పని అంతంత మాత్రంగానే జరిగింది. పరమటి పాళెం నుంచి ఇనుక దిబ్బల మీదుగా పల్లిపాళానికి మరో

తొరవ ఐవ పేజీలో



నెల్లూరు 39వ వార్డులో పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. కార్పొరేషన్ సందానిబాషా, నల్లాబీర్, ఎమ్మార్వో రామిరెడ్డి ప్రక్కన వున్నారు.

తొలి సమావేశంలోనే అల్లుకుపోయిన "కల్పలత"!

గూడూరు మునిసిపల్ ఛైర్మన్‌గా అఖండ విజయాన్ని సాధించిన కోడూరు కల్పలత జీవిత జరిగిన మునిసిపల్ తొలి సమావేశంలోనూ సమర్థవంతంగా సభ్యుల

నిర్వహణలో చాతుర్యం

రిగిన ప్రశ్నలకు ఎటువంటి తొట్రుపాటు పడకుండా సమాధానాలు చెప్పి వారిని సమాధాన పర్చగలిగారు. సమావేశం మొదలు కాగానే కల్పలత మాట్లాడుతూ మునిసిపల్ ఛైర్మన్ కుర్చీలో కూర్చోగానే గొప్ప స్థానానికి వేరుకొన్నట్లు భావించడం లేదు. మునిసిపల్ కౌన్సిలర్లందరితో కలసి పనిచేసి పట్టణాభివృద్ధిని సాధించినప్పుడే నిజమైన ఆత్మ సంతృప్తి కల్గుతుందన్నారు. అనెండా చర్చకు రాగానే 6వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఎల్లసిరి గోపాలరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది కూరగాయల మార్కెట్ వేలం పాట పాడి బకాయి వున్న కాంట్రాక్టర్‌పై ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలపాలని కమిషనర్‌ను నిలదీశారు. ఉన్నతాధికారుల ఈ విషయం విన్నవించామని ఆదేశాలు రాగానే తగిన చర్యలు తీసుకొంటామని ఛైర్మన్ ఆయనను సమాధాన పర్చగలిగారు. మునిసిపాలిటి వద్ద నిరుపయోగంగా వున్న ఇనుప సామగ్రిని అత్యంత తక్కువ ధరకు వేలం చేయవలసిన అవసరం లేదని, పట్టణంలో వున్న ఇటు వంటి సామగ్రిని మొత్తంగా కలిపి ఒకేసారి వేలం వేస్తే లక్ష రూపాయలకు పైగా మునిసి పాలిటి ఖజానాకు సమకూరుతాయని ఇండిపెండెంట్ కౌన్సిలర్ నెల్లూరు రమణారెడ్డి పలవో యిచ్చారు. గత ఐదేళ్లుగా ఇళ్ల పన్నులు కట్టిని వారిపై ఒకేసారి ప్రస్తుత పాలక వర్గం ఒకేసారి దండెత్తితే ప్రజల్లో అలజడి బయలుదేరుతుందన్న అనుమానాన్ని 9వార్డు కౌన్సిలర్ కొట్టు ఉదయకుమార్ వ్యక్తం చేశారు. బిల్‌కలెక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే బకాయిలు పేరుకుపోయాయని రెండవ వార్డు టిడిపి కౌన్సిలర్ బిల్లు చెంచురామయ్య సభలో ఆరోపించారు. పట్టణంలో పారిశుధ్య పరిస్థితి బాగోలేదని నిబ్బందిని నిలదీస్తే జీతాలు ఇప్పించమంటున్నారని ఈ సమస్యను కౌన్సిల్ పరిష్కరించాలని తెలుగుదేశం కౌన్సిలర్ గిరి సురేంద్రనాథ్ ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. దూరపు నగర అప్రోచ్ రోడ్డును ఆర్‌అండ్‌బి శాఖకు అప్పజెప్పేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రోడ్డుకు ఇరువైపులా వుంటున్న కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మార్వోకి వినతి పత్రం సమర్పించాలని సభ తీర్మానించింది.

సమాధానాల్లో సహనం

సమావేశంలో చర్చకు వచ్చిన ప్రతి అంశంపై కాంగ్రెస్ కౌన్సిలర్ ఎల్లసిరి గోపాల రెడ్డి మాట్లాడను ప్రయత్నించగా ఛైర్మన్ మీరు మాట్లాడేందుకు పోటీలు పడ్డారు. టిడిపి కౌన్సిలర్లందరూ కొత్తవారు - మునిసిపల్ సమావేశంపై అవగాహన లేకపోవడంతో సంతకు వచ్చి వింతను చూస్తున్నట్లు కూర్చున్నారు.

ఆయన్ను సమాధానపర్చి కూర్చోబెట్టగలిగారు. వైస్ ఛైర్మన్ పదవి కోసం పోటిపడుతున్న ఇండిపెండెంట్ కౌన్సిలర్లు నెల్లూరు రమణారెడ్డి, కొట్టు ఉదయకుమార్‌లు ప్రతి అంశం

పాదుపులక్ష్మి సిగలో 'దీపం'సెగ

గూడూరు మునిసిపాలిటి పరిధిలో దీపం పథకం క్రింద మంజూరు చేసిన గ్యాస్ కనెక్షన్లలో అనేక అవకతవకలు జరిగాయి. పాదుపులక్ష్మి గ్రూపు లీడర్లు అవినీతికి పాల్పడటం, అధికారులు ఉదాసీన వైఖరి అవలంభించడం వల్ల పథకం పక్కదారి పట్టిపోయింది. గ్రూపు లీడర్లు గుర్తింపు కార్డులపై సభ్యుల పేర్లు వ్రాసి ఫోటోలు మార్చేసి నిలింధర్లను బోరంగంగా అమ్మేసారు. దీంతో పలువురు పాదుపులక్ష్మి గ్రూపు సభ్యులు తమ లీడర్లను సంఘాల నుంచి బహిష్కరిస్తున్నట్లు తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు పంపించారు. తాము గ్యాస్ నిలింధర్లు అమ్మగా వచ్చిన మొత్తాన్ని అధికారులకు గ్రూపు లీడర్లు పంచడం వల్ల దర్యాప్తు నత్తనడకన **పాగేందవి** వర్గులు ఆరోపిస్తున్నారు. ఈ **వ్యవహారమై** వున్నతాధికారుల దర్యాప్తు **జరిపిస్తే** బాగుంటుంది.

జిల్లావార్తలు

నాణ్యత లోపం నీటి ప్రాజెక్టుకు శాపం!

ఉదయగిరి వెంట ప్రాంతంలోని వరికుంటపాడు, దుత్తలూరు, కొండాపురం, ఉదయగిరి మండలాల్లోని ప్రజలకు ఫ్లోరిన్ రహిత త్రాగునీటిని సరఫరా చేసే ఉద్దేశంతో ఏడు కోట్ల రూపాయల వ్యయంతో గండి పాళెం వద్ద నిర్మితమవుతున్న ప్రాజెక్టు పనులు అధికార నిర్లక్ష్యం, కాంట్రాక్టరు అలసత్వం కారణంగా నత్తనడకన సాగడమే కాకుండా **నాణ్యత** కూడా **కొరవడింది.**

కాంట్రాక్టరు, డిపార్టుమెంటు అగ్రిమెంట్ ప్రకారం గత ఏడాది జూన్, జూలై నాటికి పనులు పూర్తయి నిర్దేశించిన గ్రామాలకు నీరు సరఫరా చేయాల్సి వుండగా, ఈ ఏడాది జూన్, జూలైనాటికి కూడా పూర్తవుతుందన్న నమ్మకం అటు అధికార్లలోనూ, ఇటు కాంట్రాక్టరులోను కనిపించడం లేదు. నిర్మాణం జరిగే చోటనే ఉంటూ పనుల నాణ్యత పర్యవేక్షిస్తూ, పనులు

తొరవ ఆఖరు పేజీలో

పరిషత్ నిధుల అవినీతికి అంతం లేదా?

ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయంలో గత నవంత్సర కాలం నుండి అవినీతి రాజ్యమేలుతోంది. ఇక్కడ పని చేసే ఉద్యోగులు, పాలకులు, కూడ బలుక్కొని పనులు విభజించుకొని నిధులు కైంకర్యం చేస్తున్నారు. పాలకవర్గంలోని సభ్యులు చేతకాని వారు కావడం, అవినీతిని అడ్డుకొనే అధికారం సంపూర్ణంగా లేకపోవడంతో సభ్యుల సంతకాలు, తీర్మానాలతో నిమిత్తం లేకుండా వేలాది రూపాయలు ప్రభుత్వ నిధులు ఛేటా నేతలు, ఉద్యోగుల జేబుల్లోకి వెళ్లిపోతున్నాయి.

మండల పరిషత్‌లోని జనరల్ ఫండ్

తొరవ ఐవ పేజీలో



శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం దుర్గామిట్ట :: నెల్లూరు



మహాకుంబాభిషేక మహోత్సవ సమాహ్వానము

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణము నందు శ్రీ అల్లూరి ఆదినారాయణరెడ్డి, శ్రీమతి సులోచనమ్మ దంపతులు మరియు వారి కుమారులు శ్రీ అల్లూరి గిరీష్‌కుమార్‌రెడ్డి-లత, శ్రీ అల్లూరి మహేష్‌కుమార్‌రెడ్డి-రాధిక దంపతుల

సంపూర్ణ ఆర్థిక సౌజన్యంతో నూతనముగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సుందరేశ్వర స్వామివారి దేవస్థానము నందు **9.4.2000 తేది ఆదివారం ఉదయం గం. 11.36 ని.లకు** శ్రీ స్వామివారి విగ్రహప్రతిష్ఠ, ధ్వజప్రతిష్ఠ, విమాన శిఖర ప్రతిష్ఠ, శ్రీ అమ్మవారికి శ్రీచక్ర ప్రతిష్ఠ, జీవధ్వజి ప్రతిష్ఠ మరియు మహాకుంబాభిషేక మహోత్సవములు శ్రీ కంచికామకోటి పీఠాధిపతుల దివ్య శుభాశీస్సులతో నిర్వహించబడును. కావున అశేష భక్త జనావళి పై పవిత్ర కార్యక్రమములందు పాల్గొని శ్రీ స్వామివారి మరియు శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుకొనుచున్నాము.



భవదీయులు

రత్నం సుందరరాజు, యం.కాం., వైస్‌స్థాపక ధర్మకర్త మరియు ఛైర్మన్

వద్దినేని సాయిబాబా, కార్యనిర్వహణాధికారి

ధర్మకర్తల మండలి సభ్యులు

శ్రీ పగడాల శివారెడ్డి, శ్రీ మెట్టు రవికుమార్, శ్రీ భువనగిరి రామమూర్తి, శ్రీ చిత్తూరు వెంకటేశ్వర్లు, శ్రీ డా. గుండ్లూరు జయచంద్ర, శ్రీ వాకాటి భాస్కరరెడ్డి, శ్రీ పొన్నపోలు దయాకర్‌రెడ్డి, శ్రీమతి బండి సునిత

9.4.2000 తేది అన్నదానం మధ్యాహ్నం 12.30 ని.లకు కలదు

నెల్లూరు ముచ్చట్లు

విహంగవీక్షణం

నెల్లూరీయునికి పద్మశ్రీ బిరుదు

నెల్లూరు జిల్లా పల్లా పోలూరు వాసి, ఐక్యరాజ్య సమితిలో అసిస్టెంట్ సెక్రటరీ జనరల్‌గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన యేనుగ శ్రీనివాసులురెడ్డికి, రాష్ట్రపతి కెఆర్. నారాయణన్ మార్చి 30తేది పద్మశ్రీ బిరుదు ప్రదానం చేశారు. ఐక్యరాజ్య సమితిలో



చేరిన భారతీయ ఉద్యోగులలో శ్రీనివాసులు రెడ్డి మొదటివారు. 1949లో ఉద్యోగంలో చేరిన ఈయన దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో సమితి తరఫున ప్రధాన భూమిక నిర్వహించారు. ప్రస్తుతం నెల్సన్ మండేలా నేతృత్వంలోని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పెటీనెట్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న రెడ్డి, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ యేనుగ వెంకట నరసారెడ్డి కుమారుడు. మంచి రచయిత కూడా అయిన శ్రీనివాసులురెడ్డి అత్యంత ప్రతిష్టాకరమైన పద్మశ్రీ బిరుదు పొందిన నెల్లూరీయుల్లో మూడవవారు. ఆయనకు మా హృదయపూర్వక అభినందనలు.

నేనే ఇన్‌ఛార్జిని!

నెల్లూరు అసెంబ్లీ నియోజక వర్గానికి తెలుగుదేశం ఇన్‌ఛార్జిని తానేనని రమేష్‌రెడ్డి పదే పదే చెబుతుండగా, ఇన్‌ఛార్జులు ఎవరూ లేరని పార్టీ జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ కంభం విజయరామిరెడ్డి ప్రకటించారు. రమేష్‌రెడ్డి మునిసిపల్ ఎన్నికల వరకే ఇన్‌ఛార్జ్ అని కంభం స్పష్టం చేయగా, తాను ఇన్‌ఛార్జ్ కానని అధిష్టాన వర్గం ప్రకటించలేదని రమేష్‌రెడ్డి వాదిస్తున్నారు. జిల్లా కన్వీనర్ మాట రమేష్‌రెడ్డి ఎలాగూ వినడు కాబట్టి అధిష్టానమే ఈ వివాదాన్ని పరిష్కరించాల్సి వుంది.

పెన్నా డెల్టాకు నీటిని నిలిపేశారు

సోమశిల జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు పూర్తిగా నీటిని నిలిపేశారు. ప్రస్తుతం సోమశిలలో 12 టిఎంసీల నీరు నిల్వ వుంది. పెన్నా డెల్టాలో రెండవ పంటకు నీటిని విడుదల చేయాలని హైకోర్టులో రైతు సంఘం దాఖలు చేసిన వ్యాజ్యం విషయమై ఇంకా వాదనలు ప్రారంభం కాలేదు.

నిస్సారంగా సాగిన కవి సమ్మేళనం

వర్తమాన సమాజం నేతృత్వంలో టౌన్‌హాల్‌లో 5తేదీ విక్రమ ఉగాది వేడుకలు జరిగాయి. చక్కిరాల శ్రీనివాసులు చెప్పిన ఉగాది పంచాంగం అంతంత మాత్రంగానే వుండగా, ఆ తర్వాత జరిగిన కవి సమ్మేళనం నిస్సారంగా సాగింది. కవుల కలాల్లో వైవిధ్య విలసితాలు, సమాజ సంస్పందనాలు కరవయ్యాయి. ఈ సమ్మేళనంలో మోనా, డాక్టర్ పెళ్లకూరు జయప్రద, జయంపు కృష్ణ, డి. పద్మాకర్, డాక్టర్ శ్రీపతిరెడ్డి, శ్రీమతి శైలజ, సి. నారాయణరావు పాల్గొన్నారు. పి.వి. రమణారెడ్డి జ్యోతి వెలిగించగా, కమర్షియల్ ట్యాక్సెస్ డిప్యూటీ కమీషనర్ ఎన్. రత్నరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కవులను రోటరి యన్ వివి. కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి అగస్త్యరెడ్డి వెంకురెడ్డి అధ్యక్షత వహించారు.


రొట్టెల పండుగ

జిల్లాలో హిందూ, ముస్లింల సమైక్యతకు ప్రతీకయిన రొట్టెల పండుగను ఈసారి 17, 18, 19 తేదీల్లో జరపాలని దర్గా కమిటీ నిశ్చయించింది. రాను రాను రొట్టెల పండుగకు వచ్చే భక్తులు ఎక్కువ కావడంతో మూడు రోజుల పాటు పండుగ విస్తరించింది.

ఏటేటా భక్తుల సంఖ్య పెరగడమే కాని, దర్గా వద్ద కనీస వసతులు సమకూర్చడంలో వక్ఫ్ బోర్డు విఫలమవుతుంది. భక్తులు కానుకల రూపంలో సమర్పిస్తున్న లక్షలాది రూపాయలను హైదరాబాద్‌లో వక్ఫ్‌బోర్డు ఖాతాలో జమ చేసుకోవడంలో అధికారులు మహా శ్రద్ధ చూపుతున్నారు. రెండేళ్ల క్రితం దర్గా వద్ద భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్‌లను నిర్మింప జేస్తామన్న వక్ఫ్ బోర్డు, రాజకీయ నాయకులు చేసిన వాగ్దానాలు నెల్లూరు చెరువు నీళ్లలో కలసిపోయాయి. ఈ ఏడాదైన దర్గా వద్ద షెడ్ల నిర్మాణానికి పునాదులు త్రవ్వుతారని ఆశిద్దాం.

శ్రీపతిరెడ్డికి డాక్టరేట్

నెల్లూరు విఆర్. కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న యర్రంరెడ్డి శ్రీపతిరెడ్డికి, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ పట్టా నిచ్చింది. క్రీ.శ. 17వ శతాబ్దంలో సిద్ధవటం సీమను పాలించిన



మల్లు అనంతరాజు రచించిన 'కకుత్స్థ విజయం' అనే ప్రబంధం మీద పరిశోధన చేసి కకుత్స్థ విజయం - సమగ్ర పరిశీలన" అనే సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి ఈ పట్టాను పొందారు. ఎస్వీయూ తెలుగు ప్రొఫెసర్ గల్లా చలపతి ఈ పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

నెల్లూరు వైస్ ఎన్నిక 12న

నెల్లూరు మునిసిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 12తేదీ జరుగుతుంది. ఈ మేరకు ఛైర్మన్ తాళ్లపాక అనూరాధ 6తేదీ నోటిఫికేషన్ జారీ చేశారు. మునిసిపల్ కౌన్సిల్ మీటింగ్ హాలులో రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నిక సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఎన్నిక పూర్తవగానే బ్యాలెట్లు లెక్కించి

తరువాయి 7వ పేజీలో

ASTRO CONSULTATION

Computer Horoscope FREE
Any Specific Problem Rs.50/-
Annual Reading Rs.100/-
(Birthday to Birthday)
Special Reading Rs.200/-
(for Five Years)
(Payments by M.O. / D.D.)
Send your Name, Date, Time & Place of Birth

"Daivagna"
N.G.S.S. PRASAD
Astrologer
16/715, Sankara Agaraharam, Brindavanam, Nellore-1, (A.P.)
e-mail : ngssprasad@usa.net


WATER PLAY - SKATING - ACTIVITY - MUSIC - DANCE - KARATE - VIDEO - AUDIO - DRAWING - PAINTING - INDOOR GAMES - GOOD ENVIRONMENT - PLAY GROUND - COMPUTERS - LABORATORY - LIBRARY

MODERN SCHOOL

RECOGNISED BY THE GOVT. OF A.P.
Saraswathi Nagar, NELLORE - 2, Ph: 327788

WELCOME TO THE MODERN WORLD
GLOBAL EDUCATION THROUGH INTERNET
MODERN EDUCATION IS AT THE FINGER TIPS OF OUR STUDENTS.

HI-TECH EQUIPMENT AND TEACHING AIDS



ADMISSIONS COMMENCED
FROM PLAY CLASS TO TENTH CLASS

NO DONATIONS NO RECOMMENDATIONS

MODERN SCHOOL IS A SCHOOL WITH A DIFFERENCE.

ARTS & CRAFTS - MODEL MAKING - AND MORE AND MORE...

అంచనాలకు అనుగుణంగానే సామంతు సుబ్బారెడ్డి విజయభేరి!

చక్కెర ఫ్యాక్టరీ ఎన్నికలలో సామంతు సుబ్బారెడ్డి విజయం అంచనాలకు అనుగుణంగానే వుంది. ఘనవిజయం అని ఏ ఎన్నికనైనా వర్ణించదలిస్తే అందుకు మంచి ఉదాహరణ ఇది. పోలైన 3100 ఓట్లలో 2260 ఓట్లు ఆయనకే వచ్చాయి. ఇది 73 శాతంతో సమానం. రైతులలో అంతటి విశ్వాసం చూరగొనడం సుబ్బారెడ్డి గారి అదృష్టం. అదృష్టానికి నిర్వచనం చెప్పదలచినా దీన్ని ఉదహరించవచ్చు. నోరు విప్పి మాట్లాడితే నోటి ముత్యాలు రాలుతాయేమోనని సందేహించి, పెదవులు గట్టిగా బిగించే తత్వం ఆయనది. పది మందితో కలివిడిగా తిరగడం అంటే ఏమిటో ఆయనకు చిన్నప్పుడు

ఆదాల కీర్తిపెంచిన కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఎన్నిక

ఎవరూ నేర్పలేదు; తనకు తెలిసి ఏ విషయంలోనూ జోక్యం చేసుకోడు; మినగల్లు గ్రామం వదలిపెట్టడు. రైతు లెవరూ ఆయన వద్దకు వెళ్లడం, పిచ్చాపాటి మాట్లాడడం జరగనే జరగదు. ఆయన అంత ఎడంగా, నన్ను ముట్టుకోకు అన్నట్లు వ్యవహరించినా రైతులు మాత్రం ఆయన్ను అభిమానించారు; ఆదరించారు; అందలమెక్కించారు. అందుకు కారణం ఆయన సమర్థత. గతంలో సుబ్బారెడ్డి గారు ఛైర్మన్ అయినప్పుడు మాత్రమే కోవూరు చక్కెర ఫ్యాక్టరీ సక్రమంగా నడిచింది. ఆయన గద్దె దిగిన మరుసటి సంవత్సరానికి కుంటి నడకలు నేర్చింది. చెరపుకురా చెడేవు అన్న సామెతను చెరకురా చెడేవు అని మార్చుకొని రైతులు చింతిస్తుండిన రోజులలో చక్కెర తియ్యదనం మరపించినవాడు సుబ్బారెడ్డి. అందు వల్లే ఆయన బిర్రబిగుసుకొని వుంటాడని తెలిసినా, పలుకే బంగారమని అనుభవమైనా రైతులు ఏకాభిప్రాయంతో ఓటు వేశారు. వారిలో విశ్వాసం చెక్కు చెదరలేదు.

చక్కెర ఫ్యాక్టరీలు చాలా సంక్షోభంలో వున్నాయిప్పుడు. దేశమంతటా అదే పరిస్థితి. చక్కెర దిగుమతులు సరళం చేయడం వల్ల ప్రతి ఫ్యాక్టరీలో లక్షల బస్తాల చక్కెరను చీమలు తింటున్నాయి. ఫలితంగా చెరకుకు తగిన ధర రావడం లేదు; ఇచ్చే స్వల్ప ధరను సక్రమంగా చెల్లించడం లేదు. నెల్లూరు వరకు చూసినా నాయుడుపేట ఫ్యాక్టరీ రైతులు పడే బాధలు అన్నిన్ని కావు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితులలో సామంతు సుబ్బారెడ్డి గారు ఫ్యాక్టరీ ఛైర్మన్ కావడం రైతులకు ఎంతో ఉపకారం. తనకున్న అనుభవంతో, అవగాహనతో, ఆయన ఫ్యాక్టరీని, రైతులను సంతోషపెట్టగలరన్న నమ్మకం అందరిలో వుంది.

రాజకీయంగా మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి కీర్తి పెంచింది ఎన్నిక. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జాగీరుగా నడిచే ఫ్యాక్టరీలో తన మాట చలామణి చేసుకోవడం ప్రభాకరరెడ్డి నేర్పరితనానికి నిదర్శనం. చివరి నిమిషంలో సుబ్బారెడ్డిని పార్టీలోకి తీసుకొనివచ్చి, చాకచక్యంగా అధికార అభ్యర్థి అన్న రాజముద్రిక వేయించడం విశేషం. ముఖ్యమంత్రి దగ్గర పరువు నిల్చేటట్లు గెలవడం అదృష్టం.

డైరక్టర్లు సైతం మెజారిటీ వారి పక్షమే అయ్యింది. అందువల్లే వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వైస్ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి రాజకీయాలకు కొత్త అయినా, గట్టి రైతు. ప్రభాకరరెడ్డికి ఆప్త అనుచరుడు. ఛైర్మన్‌కు సహకారం అందించ గల సహనం, సంయమనం కల్గినవాడు.

కాంగ్రెస్ పార్టీకి మాత్రం చక్కెర ఫ్యాక్టరీ ఎన్నిక చేదుమాత్రతో సమానం. గత పాతికేళ్ల చరిత్రలో ఇంత అవమానకర పరిస్థితి ఎప్పుడూ ఎదురై వుండదు. గెలవడం, ఓడడం కాదు; అసలు అభ్యర్థే దొరకని దుస్థితి బాధాకరం!

NEWPORT
UNBEATABLE STYLE
రెండు ట్రవుజర్స్ కొనండి!
రూ.200/- తగ్గింపు పొందండి!
మ్యారేజీ సీజన్ సందర్భముగా
అన్ని మిల్లుల సూటింగ్స్, షర్టింగ్స్
జెంట్స్ రెడీమేడ్స్
లేటెస్ట్ డిజైన్లకు విచ్చేయండి!
నెమలీ జంక్షన్
కాపువీధి, నెల్లూరు. ఫోన్: 325420

చందాదారులు - ప్రకటనకర్తలకు మనవి

జమీన్‌రైతు చందాదారులు, ప్రకటనకర్తలు చెల్లించే చందాలు, ప్రకటన ఛార్జీలు మా ఆఫీసులలోగాని, బిల్‌కలెక్టర్ వద్దగాని చెల్లించి ఆఫీసు రసీదు పొందండి. మా రసీదులేని చెల్లింపులకు మేము జవాబుదారీకాదు.

... మేనేజరు, జమీన్‌రైతు

WANTED

A JOURNALIST KNOWING GOOD ENGLISH (Male / Female)
ATTRACTIVE SALARY WILL BE GIVEN.
— CONTACT —
Advt. Box No. 612
c/o Zamin Ryot, Nellore - 524 001

జిల్లాఎమ్మెల్యేలు సిగ్గుతో తలదించుకోవాలి!

కండ్లేరు, సోమశిల రిజర్వాయర్‌లను పూర్తిగా వినియోగంలోకి తెచ్చేందుకు రాజకీయవాదులు కాని, అధికారులు కాని ఏ మాత్రం ప్రయత్నం చేయక పోవడం దురదృష్టకరం. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా ఈ రెండింటికి చిల్లిగవ్వ నిధి కేటాయింపు జరగలేదు. సోమశిల ప్రాజెక్ట్ పూర్తయ్యి పరిహనేళ్లు గడిచి పోయాయి. నిర్మాణ పరంగా ఒక్క రూపాయి పని పెండింగ్‌లో లేదు. కావలసిందల్లా భూ సేకరణ మాత్రమే. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రతికి వున్నంత కాలం భూ సేకరణ నిధుల గురించి

కండ్లేరు, సోమశిలకు బడ్జెట్‌లో చిల్లిగవ్వలేదు

అసెంబ్లీలో అరుగుతూనే వుండేవారు. ఇప్పుడు ఆ మాట మాట్లాడే ఎమ్మెల్యేయే జిల్లాలో లేరు. ఈ విషయంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు దొందూ దొందే! ప్రాజెక్ట్ నిర్మాణ దశలోనే భూ సేకరణ జరిపి వుంటే, పది, పదిహేను కోట్లతో జరిగి పోయివుండేది. ఇప్పుడందుకు 150 నుంచి 200 కోట్లు కావలసి వస్తున్నది. అయితే దాని వల్ల రైతులకు కల్గే మేలు, వ్యవసాయ ఉత్పత్తులలో వచ్చే పెరుగుదలతో పోలిస్తే రెండు వందల కోట్లూ పెద్ద లెక్కించ గల్గినవే కావు. దాని వల్ల రిజర్వాయర్‌లో దాదాపు 35 టిఎంసిల అదనపు నీరు నిల్వ చేయవచ్చు. అంటే దాదాపు మూడున్నర లక్షల ఎకరాలలో పంట పండుతుంది. ఎకరాకు పదివేల రూపాయల విలువైన ధాన్యం ఉత్పత్తి అవుతాయనుకున్నా ఏటా 350 కోట్ల రూపాయల ఉత్పత్తి సాధ్యమౌతుంది. వృధాగా సముద్రానికి వెళ్లే నీరు పల్లెల్లో సిరి సంపదలు నింపుతుంది.

అంత కంటే దారుణం - కండ్లేరు రిజర్వాయర్ దుస్థితి. వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ రిజర్వాయర్‌ను వృధాగా వీరు వెడుతున్నారు. సోమశిల వలె ఇక్కడ భూ సేకరణ సమస్య కూడా లేదు. సమస్య అల్లా - మట్టికట్ట బలహీనం కావడం. కాంట్రాక్టర్ల కక్కుర్తి, ఇంజనీర్ల అవినీతితో రిజర్వాయర్ కట్టలు అనకవవలుగా తయారయ్యాయి. నీరు పెడితే కోసుక పోతున్నాయి. రిజర్వాయర్ నింపితే గండి పడడం ఖాయం. దానికి భయపడి మద్రాసుకు కావలసిన నీరు మాత్రమే నింపుతున్నారు. 75 టిఎంసిల సామర్థ్యం వున్నా - 11 టిఎంసిలకు మైన వచ్చే నీటిని సముద్రానికి వదిలేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం - రివిట్‌మెంట్ కడితే మట్టి కట్ట నిలుస్తుంది. రిజర్వాయర్‌లో నిండుగా నీరు నింపవచ్చు. ఇప్పటికిప్పుడు భ్రాంచి కాలువల నిర్మాణం జరగపోయినా, రిజర్వాయర్‌లో నీళ్లు వుంచితే రాపూరు, వెంకటగిరి తాలూకాల తోట రైతులకు ఉపయోగం తోపాటు, భూగర్భ నీటి మట్టం పెరిగి మెట్ట పొలాలన్నీ మాగాణులుగా మారుతాయి. ఇంత ప్రాధాన్యం కల్గిన ఈ ప్రాజెక్ట్‌లను ఇంత నిర్లక్ష్యం చేయడం అన్యాయం. జిల్లా ఎమ్మెల్యేలు సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి ఇది.

సవరణలు

2వ పేజీ తరువాయి

తిసిపారేయడానికి లేదు. కొన్ని సవరణలు న్యాయవృత్తికి, వ్యాయస్థానాల ప్రతిపత్తికి అవసరమైనవే. వాటిలో ప్రథమమైనది - ప్రతి కేసూ కోర్టుకు రానవసరం లేకుండా ఆర్బిట్రేషన్ చట్టం క్రింద, లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించు కోవల్సింది. ఈ విధానంలో కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజుల భారం ప్రజలపై వుండదు.

భారత న్యాయచట్టం నూరేళ్ల క్రితం నాటిది. వందేళ్లుగా ఆచరణలో వున్న ఒక చట్టాన్ని ఒకేసారి గందరగోళ పరచడం మంచిది కాదు. చట్టాన్ని సమగ్రంగా పరిశీలించి, కోర్టులలో కేసులు పేరుక పోవడానికి కారణం ఏదో కూలంకషంగా చర్చించి, ఆ తర్వాత సవరణలు చేస్తే ఎవరికీ అభ్యంతరం వుండదు. కేంద్ర న్యాయశాఖ పెద్దలు తమ తప్పును మర్చిపోయి, మాతన చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమం చేసి న్యాయవాదులను నేరస్తుల వలె చూడడం క్షంతవ్యం కాదు. ఉద్యమానికి వ్యతిరేకంగా వారు పత్రికలలో చేసిన ప్రకటనలు తీవ్ర అభ్యంతరకమైనవి. ప్రజలను తప్పుదు నమాచారంతో మభ్యపెట్టు చూడడం, న్యాయవాదుల పట్ల చులకన భావం కల్గే వ్యాఖ్యలు ఆ ప్రకటనలలో ప్రచురించడం క్షమించరాని నేరం. *

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ తరువాయి

ఫలితాలు ప్రకటిస్తారు. నెల్లూరు వైస్ చైర్మన్ బరిలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ వుంటుంది. వీరికి మద్దతు ఇవ్వాలా వద్దా? అనే విషయమై సిపిఎం పార్టీ 8తేదీ ప్రత్యేకంగా సమావేశమౌతుంది. తెలుగుదేశం అభ్యర్థి పోటీలో వుంటారా లేక బిజెపి అభ్యర్థి ఖరారవుతారా అన్నది ఆయా పార్టీల అధిష్ఠానవర్గాలు నిర్ణయించాల్సి వుంది.

రేడియోలో గోపాలరావు కథ

జమిన్‌రైతు చిత్ర సమీక్షకురు గ్రిద్ద లూరు గోపాలరావు రచించిన 'బరువైన సమస్య' కథను ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం 13తేదీ మధ్యాహ్నం 12.40 నిమిషాలకు కార్మికుల కార్యక్రమంలో ప్రసారం చేస్తుంది. వివి అభిప్రాయం తెలుపమంటున్నారు గోపాలరావు.

పదవీవిరమణచేసినఎజిఎం

బారకాస్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేసి బండారు సత్యనారాయణ 31తేదీ రిటైర్డ్ అయ్యారు. ఈ సందర్భంగా హోటల్ శివంలో బ్యాంకు వుద్యోగులు టి. గోపికృష్ణ, వి. శ్రీనివాసులు, ఎం. గోపినాథ్, కె. రమేష్, ఎన్. శ్రీధర్, నాగేంద్ర, పెంచలయ్య, కళ్యాణ సుందరం వీడ్కోలు సభను ఏర్పాటు చేసి సత్కరించారు.

మరణాలు

నెల్లూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బర్మా పెల్ శెవయ్య (చెరుకుమూడి సదాశివరావు) (85) 5తేదీ హైదరాబాద్‌లో మరణించారు. శెవయ్య రోటరీ క్లబ్ మెంబర్‌గా పలు సంస్థలకు గుప్తదానాలు చేశారు. ఈయనకు ముగ్గురు కుమార్తెలు. వారి కుటుంబాని మా సానుభూతి. *

Before the District Consumer Disputes Redressal Forum, Nellore

C.D. No. 137/98

B. Vinil Kumar, being minor, rep. by his father B. Ravi Kumar ... Complainant

Vs.

To : Sri Balaji Real Estates, rep. by its Managing Partner, Y. Veera Reddy, Bhaktavatsala Nagar, A.K. Nagar (PO), Nellore ... Respondent

The above case is posted for your notice on 2.5.2000. Hence please take notice to attend on that day. If you do not attend, the matter will be decided in your absence.

Date of adjournment : 2.5.2000

D. GOWRI SHANKAR
Advocate, Nellore


Padmavathi Ads. Ph: 33950

National NIPPO

BATTERIES TORCHES

Get more out of Life





Technology from National Panasonic Japan.

స్త్రీల కన్నీటి బిందువులు

శ్వేత సంతకాలు

శ్వేత సంతకాలు సంకలనం ఆరుగురు కవుల వచన కవితల సంకలనం. వీరిలో ముగ్గురు స్త్రీలు, ముగ్గురు పురుషులు.

స్త్రీ రచయితల్లో దోర్నాదుల సుబ్బమ్మ 10 కవితలు, వి. ప్రతిమ 10 కవితలు, పి. సుజనారామం ఎనిమిది కవితలు వ్రాశారు. పురుష రచయితల్లో పెరుగు రామకృష్ణ 12 కవితలు, బత్తుల మనోహర్ 4, షేక్ ఖాదర్ షరీఫ్ 8 కవితలు వ్రాశారు.

> **గ్రంథసమీక్ష**
> సమీక్షకుడు
> దుగ్గిశెట్టి వెంకట రమణయ్య
> ప్రతులకు:
> మణి బుక్‌స్టాల్, సండేమార్కెట్,
> నెల్లూరు-1 వెల: 25/-

ఈ కవితలు చదివిన తర్వాత యీ సంకలనంలో స్త్రీ, పురుష భేదం అవసరమనిపించింది. పర్యాకులేక్షణులైన స్త్రీల హృదయ స్పందనం యీ కవితల స్వరూపం. కొన్ని కవితలు స్త్రీల కలాల నుండి చిందిన కన్నీటి బిందువులు. అవి సింధువులై పాఠకు



నెల్లూరు వర్ధమాన సమాజం నేతృత్వంలో జరిగిన విక్రమనామ ఉగాది వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న పి.వి. రమణారెడ్డి, ప్రక్కన వఖాపోషకులు వి.వి. కృష్ణారెడ్డి, కమర్షియల్ ట్యాక్సు డిప్యూటీ కమీషనర్ యస్. రత్నరాజు, సభాధ్యక్షులు అగస్త్యరెడ్డి వెంకురెడ్డి వున్నారు.

లను ముంచి వేస్తాయి. అనుపమానమైన అభిమాన సంఘర్షణ కొన్ని కవితల ప్రత్యేకత. ఇవి దాంపత్య జీవిత విమర్శలు. జీవితంలోని చీకటి కోణాలనే శ్వేత సంతకాలు ఆవిష్కరిస్తాయి. ఈ కవితలు మధ్యతరగతి మగువల మనోమథనం. ఆశయాలు, ఆశలు, వాస్తవాల మధ్య జీవితంతో సంసార బాధ్యతలతో రాజీపడలేని గృహిణి అంతస్సంఘర్షణ. కొన్ని కవితలు స్వగతాలని పిస్తాయి. కాని కాలాను గుణం చిహ్నాలుగా పరిగణించవచ్చు. "Poetry is at best a criticism of Life" అంటే కవిత అంటే జీవిత విమర్శయే.

స్త్రీ రచయితల దృష్టి వారి సమస్యల పైననే, కొందరి భాష పరుషం. అశ్లీలపు టంచులపై పయనిస్తుంది. కొందరిది సరళం, మృదులం, సున్నితం.

వి. ప్రతిమ: స్త్రీ సమస్యల పరిధిని దాటిన కవితలు రచించారు. పోరాట చరణం కవితలో ఆడిటివాడు ఆత్మస్థైర్యం ప్రశంసించబడింది. ఆకాశవీధిలో ఆకలి ఆశల పరిపిల్లు వెంట పరుగిడుతుంది.

పి. సుజనారామం: నీ దగ్గరున్న దేమిటి? అన్న కవితలో కొన్ని సూక్తులు బ్రహ్మాండం. దోర్నాదుల సుబ్బమ్మ వ్రాసిన జీవితం పుస్తకంలోంచి - ఓ పేజీలోకి వెళ్తే "నేను రోజూ రెండుసార్లు మరణిస్తుంటాను. పగలు వంటగదిలో - రాత్రి పడకగదిలో - మెళ్లో తాళిపడ్డ మరుక్షణమే. మనసు వివస్త్ర అయ్యి కూర్చుంటుంది" అని వ్రాశారు.

పురుషుల కవితలు

పెరుగు రామకృష్ణ ప్రపంచంలోని పైశాచికత్వంలో విచలితుడై వ్రాసిన కవిత లున్నాయి. సంఘంలోని ఫైనాన్సు కంపెనీల దగాలను తన కవితల్లో నిరసించారు. శాపగ్రస్త బాల్యాన్ని రాలే ఆయిల్ చుక్కలా జారే మసి బారిన పసితనాన్ని వర్ణిస్తారు. "సెల్ఫ్ గర్లను" సింగారించుకొన్న యౌవనం తాకట్టు పెట్టిన చిరుద్యోగంగా చిత్రిస్తాడు.

బత్తుల మనోహర్ కవితలు: వీరి కవితలు సామాజిక పతనాన్ని ప్రతిబింబిస్తాయి. వీరు చక్కని చిక్కని ఉపమానాలతో పోల్చించారు. రుతువుల రుతుస్రావంలో ఛిద్రమైన జీవితాలు. రుతుస్రావంలో పడే బాధ జీవితానికి పోలుస్తారు. షేక్ ఖాదర్ కవితలు: అందమైన అరణ్యంలో విప్లవ పోరాటాన్ని ఆ కవిలో వున్న వారిని చూస ఆ కవి నటించినట్లు పోలుస్తారు. విషాద విభ్రాంతిని చిత్రిస్తారు.

ఈ ఆరుగురి కవితలు వారి వారి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని, స్వరూప స్వభావాలను, అనుభవ అనుభూతులను - ప్రస్ఫుటీకరించాయి. భిన్న ప్రయోగాలను, భిన్న వ్యక్తిత్వాలను జీవిత ప్రభావాలను ఆవిష్కరించే ఈ కవితలు ప్రజల మన్నన పొందుతాయి. ఈ పుస్తకానికి విషయసూచిక లేకపోవడం తీరని లోపం.

ఐదు రోజులు

5వ పేజీ తరువాయి

రోడ్డు ఎమ్మెల్యే వేయించి అందరినీ ఆశ్చర్యపర్చారు. గ్రామానికి మూడు వైపులుగా రోడ్డు వేయించినా ఏ రోడ్డుపైనా బస్సురాదు. గ్రామస్తులు 1 1/2కిలోమీటర్ మేర జాతీయ రహదారి వద్దకు నడిచి బస్సుఎక్కాలి. గ్రామంపై ప్రేమాభిమానాలు వెల్లి విరిసి ఎమ్మెల్యే రోడ్డు వేయించారా, తన అనుచరులైన కాంట్రాక్టర్ల సంక్షేమం కోసం వేయించారనే విషయమై సమాధానం తెలుసుకోవడం పెద్ద కష్టంకాదు. ఒకే గ్రామానికి మూడు వైపుల రోడ్డు వేసే అవసరం ఎందుకొచ్చిందని ఏ వున్నతాధికారి అడగక పోవడం విడ్డూరమే.



జిల్లా యువజన సేవల శాఖ ఉత్తమ సామాజిక సేవ కార్యకర్త అవార్డును కోవూరు మండలం, గంగవరానికి చెందిన తలారి మురళీకృష్ణకు అందిస్తున్న డి.ఆర్.డి.ఎ. పి.డి. శ్రీధర్, సెట్విల్ సి.ఇ.ఓ. గుప్త, జిల్లా యూత్ ఆఫీసర్ జె.యు.కె. ప్రసాద్.

కల్పలత

5వ పేజీ తరువాయి

నిధులుగాని ఇతరత్రా నిధులు ఏ విధంగా సొంతం చేసుకొని జేబులు నింపుకోవాలో తెలియజెప్పేందుకు ఈ కార్యాలయంలో పనిచేసే ఇంజనీరింగ్ అధికారి ఒకరు పూర్తి స్థాయి తర్ఫీదు ఇస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలున్నాయి. అవసరం లేకున్నా రోడ్లు, పైపు లైన్లు, క్వార్టర్ల మరమ్మత్తులు, ఇతర పనులకు ప్రతిపాదనలు తయారు చేయడం, సభ్యుల ప్రమేయం లేకుండానే ఆమోదం పొందడం, పనులు చేయకుండానే ఎం బుక్కులో రికార్డు చేయడం, డ్రా చేసిన నిధులలో వాటాలు పంచుకోవడం పరిపాటైంది. పరిషత్ కాలపరిమితి ముగిసే దశలో సభ్యులకు తెలియకుండానే ఆమోదం పొందినట్లు ప్రతిపాదనలు తయారు చేసి లక్షా 10వేల రూపాయలు డ్రా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇ.ఎ.యస్. నిధులు కూడా అవసరం వున్న చోట పనులు ప్రతిపాదించకుండా, ఇంజనీరింగ్ అధికారి, ఆయన చుట్టూ రోజూ ప్రదక్షిణలు చేస్తూ, అవసరాలు సమకూర్చే వారికి అనుకూలంగా తయారుచేసి పంపారు. మరుగుదొడ్ల నిధులు మరుగున పడకుండా పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చినట్లు రికార్డులు ద్వారా ఒక పర్యాయం కట్టి డబ్బులు పొందిన వారికే తిరిగి మంజూరు చేస్తూ, అదే లెట్రిన్‌లకు డబ్బులు డ్రా చేస్తున్నారు. ఈ మండల పరిషత్ కార్యాలయంలో జరిగే అవినీతికి అధికార్ల పాలనలోనైనా అంతం లేదా? పట్టించుకొనే ఉన్నతాధికారే లేరా?

విక్రమకు స్వాగతం

-డా.జె.వి. సుబ్బరాయుడు

ప్రాతేయ శిఖరాన
ఉషశ్రీకాంతులు ప్రసరించేవేళ
పరమ శివుడు అంబతో
నృత్యకేళనలో తన్మయుడై యున్నవేళ
భూపాలరాగంలో ప్రకృతి
మానవాళిని మేల్కొల్పుతున్నవేళ
రాత్రంతా కారుచీకటి
నీటిలో స్నానం చేసి
వెలుగు చూచేందుకు
జలజాంతచంద్రరేఖలాగా
భువికి దిగి వస్తున్న
విక్రమా! నీకిదే మా హార్దిక స్వాగతం

విచ్చిన పుష్పపాదులా
రాగమాలికలా
వెల్లువైన ఆత్మీయతలా
అభయహస్తంతో
వరాలు కుమ్మరిస్తూ
నీవు వస్తావనుకున్నాం
కాని మానవ బుద్ధిచాంచల్యాన్ని
చీకటి వెలుగుల కలయికలో
ప్రబోధించుకుంటూ
దిగాలుగా, నిర్లిప్తంగా
వస్తున్నావేమిటి?
నిన్ననే వెళ్లిపోయిన
'ప్రమాది' నీకేమైనా చెప్పిందా
ఈలోకపు పాపాలను గురించి

అయినా ప్రమాధి ఈశ్వరీయమైన
వరాలు మాకేమీ ఇవ్వలేదు
మా జీవనయానానికి బంగారు బాటలు
వేయలేదు
కుర్చీలకోసం కొట్లాటలు
బాంబుల బాలాటలు
స్కాముల సంతర్పణలు
మారణహోమాలు నేర్పింది
అర్థాంతరంగా అంతమైన పాలనలు
అర్థరహితమైన ఎన్నికలు
మాకు ప్రసాదించింది
మోకాలికి బోడితలకు ముడివేసే
రాజకీయ ఇంద్రజాలం నేర్పింది
మనిషితనాన్ని మంటగలిపి
రాక్షసత్వాన్ని రుచిచూపింది
ధరలు పెంచి విలువల అంతర్ధానం
చేయడం నేర్పింది

అయినా చుట్టుపుచూపుగా
అరవైఏళ్లకోసారి వచ్చి చూచివెళ్లే మీకు
మా కష్టసుఖాలు ఎలా తెలుస్తాయి
అందుకే మీ పేర్లు కూడా మాకు
గుర్తుండవు
మీకంటే మా రాజకీయ
నాయకులేనయం
ఐదేళ్లకొకసారైనా చిరునవ్వులు చిందిస్తూ
వరాల మూటలు మాయిళ్లముందు
దించుతూ
వంకరదండాలు పెడ్తూ మాకు కన్పిస్తారు

కోటీశ్వరులు - పరమబికారులు
మహామానవులు - దారుణదానవులు
నరహంతకులు - పరమశాంతులు
కన్నీటిబొట్లు చమురుగా పోసుకొని
మినుకు మినుకు మనే గుండె
దీపాన్ని వెలిగించుకొని
అర్ధరాత్రివేళ జీవితానికి అర్థాన్ని
వెతుక్కునే
వేదనాజీవులు ఎందరో ఉన్నారు మా
దేశంలో

అందర్నీ చూడు-
మాకు జీవిత ప్రయోజనాన్ని నేర్పు
మానవత్వాన్ని నేర్పు
ఈ దేశాన్ని స్వర్ణభారతం చెయ్యి
కోడెత్రాచుల కోరల నుంచి
అమృతం పిండు - నీవు విక్రమించు-
నీకు వసంతోత్సవాలు చేసుకుంటాం
నీకు పొంగళ్లు పెట్టుకుంటాం
మొండిచేయి మాత్రం చూపించి వెళ్లకు
హృదయాన్ని పరిచి
నీకు అంజలిస్తూ
స్వాగతం పలుకుతున్నాం

జమీన్‌రైతు చందా
సంవత్సర చందా రూ.100లు
విదేశాలకు చందా రూ.650లు
విడిప్రతి రూ.2లు

ఇల్లు అమ్మబడును
నెల్లూరు టౌన్, ఆచారి వీధి మెయిన్ రోడ్డు నందు సాయి సరస్వతి కాన్వెంటుకు, జ్యోతి కాన్వెంటుకు మధ్యలో గల డోర్ నం.18/352/1 గల 14 1/2 అంకణాలు గల మిద్దె ఇల్లు అమ్మబడును. వివరాలకు
ఫోన్:306250

ఇల్లు అమ్మబడును
నెల్లూరు, వేదాయపాళెం, చంద్రమౌళినగర్, 10వ వీధిలో, డోర్ నం.26-1-1379రులో 33 1/3 అంకణాల స్థలములో 12 అం.ల మిద్దె ఇల్లు, 4 అంకణాల రేకుల కట్టుబడి గల ఇల్లు మొత్తం అమ్మబడును. వివరములకు పై అడ్రస్సులో సంప్రదించ గలరు.

కుక్కలు రంభకు బంధుమిత్రులు

గ్లామర్ హీరోయిన్ రంభకు కుక్కలంటే మహామోజు. షూటింగ్ లేకుంటే చాలు, ఇంట్లో కుక్కలతో సరసాలు ఆడుతోంది. ఇటీవల ఒక యువ జర్నలిస్టు రంభ ఇంటర్వ్యూ కోసం వెళ్లి, మీ ఇంట్లో ఇన్ని

హైదరాబాద్ సినిమా వార్తలు

కుక్కలున్నాయేమిటి అన్నాడట. అంతే రంభతోపాటు ఆమె కుక్క, కుటుంబ సభ్యులు ఆ జర్నలిస్టుపై 'కయ్' మని లేచాయి. రంభ కాస్త సర్దుకొని దయచేసి వాటిని కుక్కలనకండి, అవి మా కుటుంబ సభ్యులు, తోబుట్టువులు. వీటిని కుక్కలంటే మా మనసులు బాధపడతాయి, వాటి పేర్లతో వాటిని పిలవాలనే క్లాస్ పీకిందట. ఆ జర్నలిస్ట్ సారీ చెబుతూ మీ కుక్కల పేర్లతో ఇంటి ముందు నేమ్ ప్లేట్ పెడితే వాటిని చదువుకొని వచ్చే వాళ్లం కదా అని చురక అంటించి వచ్చాడట.

పెళ్లి కుదిరింది - పేమెంట్ మారింది

షాలిని పెళ్లి కుదరడంతో హీరో అజిత్‌కున్న డిమాండ్ మరింతగా పెరిగింది. తమిళంలో నెంబర్ వన్ అనుకొన్న విజయ్ కొన్ని ఫ్లాపులతో వెనుకబడటంతో అజిత్‌కు ఎదురు లేకుండా పోయింది. ముగవరి చిత్రం తీసే సమయాన 50లక్షల పారితోషికం తీసుకొంటుండిన అజిత్, ఆ చిత్రం హిట్ తర్వాత 70లక్షలకు తన పారితోషికం పెంచాడు. ప్రస్తుతం ఆయనను బుక్ చేసుకోవాలంటే కోటి రూపాయలు ఒకే ఒక పేమెంట్‌లో ఇవ్వాలట. జీవితంలో కొత్త పెళ్లాం కాలిడితున్న వేళా విశేషం వల్ల ఈ యోగం పట్టిందంటున్నారు.



తిక్కవరపు సుబ్బరామిరెడ్డి కళాపీఠం లైఫ్‌టైం మిలీనియం డిస్టింక్షన్ అవార్డును భారతరత్న పండిట్ రవిశంకర్‌కు అందిస్తున్న చిరంజీవి, జనరల్ కెవి కృష్ణారావు, సుబ్బరామిరెడ్డి, సినారె. చిత్రంలో ఎమ్పీ దాసరి నారాయణరావు, జస్టిస్ రంగనాథ మిశ్రా కూడా వున్నారు.

సినీనందులకు నిధులు నిల్

ముఖ్యమంత్రి చంద్రబాబు కంప్యూటర్ ముందు కూర్చొని మీటలు నొక్కి ప్రపంచ వ్యాప్తంగా వున్న నాయకులను బురిడీలు కొట్టిస్తుంటారు. కాని ఆయన మాటలకు చేసే చేష్టలకు పొంతనే వుండదు. గత

వాయిదాపడ్డ సంబరాలు

ఏడాది ఉగాది రోజున ఏర్పాటు చేసిన నంది అవార్డు ప్రదానోత్సవంలో ఉగాది రోజునే సినిమా రంగానికి సంబంధించిన నంది అవార్డులు బహూకరిస్తామని బహిరంగ ప్రకటన చేశారాయన. కాని ఈ ఏడాది ఉగాది నంది అవార్డుల ప్రాథమిక కార్యక్రమాలే ప్రారంభం కాలేదు. ఆరాతీస్తే సమాచార శాఖకు ప్రభుత్వం కేటాయించే బడ్జెట్‌లో ఆ అవార్డు ప్రదానోత్సవానికి అవసరమైన బడ్జెట్ ప్రభుత్వం కేటాయించలేదట. ఈ చిన్న ఉత్సవానికి బడ్జెట్ కేటాయించని ప్రభుత్వం చిత్ర పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం కొత్తగా సబ్సిడీ లేమిస్తుందని సినీ జీవులు వ్యాఖ్యానిస్తున్నారు.

విజయశాంతి రికార్డు

ఈ యేడాది 11 చిత్రాల్లో హీరోయిన్‌గా నటించను విజయశాంతి ఒప్పుకొంది. ఈ మధ్య కాలంలో హీరోలు, హీరోయిన్లు చిత్రాల సంఖ్యను తగ్గించుకోవడం ఫ్యాషన్‌గా చేసుకొంటే, విజయశాంతి చేతిలో ఇన్ని చిత్రాలుండడం విశేషమేనని చెప్పాలి. అడవి చుక్క, వందేమాతరం, సాహసబాలుడు - విచిత్ర కోతి, న్యూస్, శ్రీశ్రీశ్రీ శ్రీమతి సత్యభామ, చిత్రాలతోపాటు తరంగ ఫిలిమ్స్, ప్రతిమా ఫిలిమ్స్, సూరజ్ మూవీస్, సురేష్ ప్రొడక్షన్స్, అమితాబ్ - విజయశాంతి కాంబినేషన్‌లో రామనాథన్ నిర్మించే హిందీ చిత్రం, వై. నాగేశ్వరరావు దర్శకత్వంలో సుమన్ సరసన నటించేందుకు విజయశాంతి తన డేట్స్ ఇచ్చారు. ఏ హీరో, హీరోయిన్ కూడా ఈ యేడాది ఇన్ని చిత్రాల్లో నటించలేదని చెప్పాలి.

రూపాయిబిళ్లకే దేవయాని కాల్షీట్

వేషాల కోసం ప్రేమలేఖ ఫేం హీరోయిన్ దేవయాని రకరకాల ట్రిక్కులు చేస్తుంది. ఈ మధ్య షూటింగ్‌కు వెళ్లినప్పుడు కాస్త చనువుగా వున్న నిర్మాత దగ్గర 'మీ దగ్గర ఓ రూపాయి బిళ్ల ఉంటే ఇవ్వండి' అని అడుగుతుంది. నిర్మాత రూపాయి బిళ్ల ఇవ్వగానే కళ్లకద్దుకొని తన హేండ్ బ్యాగ్‌లో వేసుకొని' ఇదెందుకో తెలుసా సార్? మీ నెక్స్ట్ సినిమాకు నాకిస్తున్న అడ్వాన్స్ అంటుంది. మీరిచ్చే రెమ్యునరేషన్ మీరివ్వండి. ఇంత అంత అని డిమాండ్ చేయను. నేను మాత్రం మీ తర్వాతి చిత్రంలో హీరోయిన్‌ను అనేసి నిర్మాత జవాబును కూడా వినకుండా వెళ్లి పోతుందట. ఈ సెంటిమెంట్ టచ్‌కు నలుగురైదుగురు నిర్మాతలు మింగలేక, కక్కలేక కమిట్ అయ్యారట. దేవయానినా... మజాకానా?

సరికొత్త పథకం

ప్రశాంత్ ప్రణాళిక

జీన్స్ చిత్ర హీరో ప్రశాంత్ క్రమశిక్షణకు అలవాటు పడ్డ వ్యక్తి. షూటింగ్ ప్రారంభంకాగానే తన నిర్మాత నుండి సినిమా షెడ్యూల్స్, లొకేషన్స్, కాస్ట్యూమ్స్, మేకప్‌లో మార్పులు, చేర్పులు మొదలైన వాటిని ముందుగానే తీసుకొంటాడు. ఆ పేపర్స్‌ను జెరాక్స్ తీసి తన కాస్ట్యూమర్, మేకప్ మ్యాన్, పర్సనల్ అసిస్టెంట్‌కు ఇస్తారు. ఇలా ప్రతి విషయాన్ని తాను, తన వాళ్లు తెలుసుకోవడం వల్ల ఆ సినిమా పట్ల మంచి అవగాహన ఏర్పడి, ఎప్పుడూ షూటింగ్‌కు కొంచెం కూడా ఆలస్యం కాదని ప్రశాంత్ అభిప్రాయం. ఈ అలవాటును తాను నటుడు కమల్‌హాసన్ నుంచి నేర్చుకొన్నట్లు ప్రశాంత్ చెప్పాడు.

* * *

మొగుడుంటే వేషాలపై మోజెందుకో?

పెళ్లయ్యాక మొగుడితో బెడ్ రూమ్‌కే పరిమితమై పిల్లల్ని కని, హాయిగా సంసారం చేసుకోకుండా సినిమా రొచ్చులో కూరుకు పోవడం ఎందుకని నమ్రతా శిరోద్కర్ ప్రశ్నిస్తోంది. ప్రముఖ హీరోయిన్ శిల్పా శిరోద్కర్ సోదరైన నమ్రతా తెలుగులో చిరంజీవి సరసన ఎం.ఎస్.ఆర్ట్స్, మహేష్ బాబు సరసన పద్మాలయా చిత్రంలో నటిస్తుంది. షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ బాలీవుడ్‌కి కూడా హాలీవుడ్ కల్చర్ వచ్చేసింది. అందుకే సినిమా హీరోయిన్లు పెళ్లి చేసుకొని కూడా హీరోయిన్లలా చిత్రాల్లో నటిస్తున్నారు. హిందీలో మాధురీ దీక్షిత్, శ్రీదేవి, కాజోల్ పెళ్లిళ్లు చేసుకొని మళ్లీ నటించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తూంది. పెళ్లయ్యాక హాయిగా పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేయక, మళ్లీ ముఖానికి రంగు లెందుకు చెప్పండి? ఈ పద్ధతి హీరోయిన్ల పాలిట

శిల్పా శిరోద్కర్

శుభ పరిణామమైనా తాను మాత్రం పెళ్లయ్యాక ఇంటికే పరిమిత మౌతానంది నమ్రతా.

నిరీక్షణతర్వాత వేషాలు!

గతంలో హీరోగా నటించి తాను క్యారెక్టర్ యాక్టర్‌గా స్థిరపడను 19 ఏళ్లు పట్టిందని రంగనాథ్ చెప్పాడు. ప్రతి ఒక్కరికీ తన రోజంటూ ఒకటి వస్తుందని ఇంగ్లీషులో ఒక సామెత వుంది. సినిమా పరిశ్రమలో వుండేవారు ఆ రోజు కోసం వెయిట్ చేయాలి అంతేకాని, నిరాశ, నిస్పృహలతో కుంగిపోకూడదు. జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకొంటే సాధించలేనిది ఏదీ వుండదు. అలాగే జీవితంలో కష్ట సుఖాలు అనేవి వస్తూనే వుంటాయి. కష్టం వచ్చినప్పుడు కృంగిపోయి, సుఖం లభించినప్పుడు పొంగి పోకుండా కష్ట సుఖాల్లో ఆత్మ విశ్వాసం అనేదాన్ని చేజారిపోకుండా చూసుకోవాలి. ఈ ఆత్మవిశ్వాసం అనేది నిండుగా తోడుంటే ఎటువంటి ఉన్నత శిఖరాలైనా అధిష్టించవచ్చని రంగనాథ్ వివరించారు.

పాపం రాధిక

రాధిక ఒక ప్రక్కన సినిమాల్లో నటిస్తూనే, మరో ప్రక్క టివి. సీరియల్స్ సొంతంగా చేస్తుంది. రాధిక సీరియల్స్ క్లిక్ కావడంతో మంచి సీరియల్స్ నిర్మాతగా ఆమెకు పేరొచ్చింది. ఈ సీరియల్స్ నిర్మాణ సమయంలోనే కొలంబోలో వున్న తన తమ్ముడు మోహన్‌ను పిలిచి టివి సీరియల్స్ నిర్మాణ బాధ్యతలను అతనికి అప్పచెప్పింది. ఆ తమ్ముడు గారేమో సీరియల్స్ బ్రహ్మాండంగా వున్నా మూడుకోట్ల రూపాయలు నష్టం చూపించాడట. ఈ నష్టాన్ని పూడ్చడానికి ఇటీవల రాధిక తనకున్న ఇళ్లలో ఒక ఇంటిని అమ్మాల్సి వచ్చింది.

స్థాయి పెరిగిన శంకర్

భారతీయుడు, జీన్స్, ఒకే ఒక్కడు చిత్రాలు తీసిన శంకర్ మంచి టెక్నిక్‌గల దర్శకుడిగా పేరు తెచ్చుకొన్నారు. శంకర్ ప్రతిభ చూసిన హాలీవుడ్‌లోని వార్నర్ బ్రదర్స్ తన సంస్థకో చిత్రాన్ని తీసిపెట్టమనడంతో ప్రస్తుతం హాలీవుడ్‌లో సెటిలయ్యారు. ఈ చిత్రం పూర్తయ్యే వరకు మరో చిత్రాన్ని శంకర్ ఒప్పుకోలేదు.

బలరాం చిత్రంలో కథా, కథనాల బలం

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

కథా నాయకుని పేరు బలరాం. అదే పేరు చిత్రానికి పెట్టబడింది. బలరాం అనే పేరులోనే వేవగల బలం వుంది. ఈ చిత్ర కథా నాయకునిలో కూడా కండ బలముంది. గుండె బలముంది. బుద్ధి బలముంది. అధికార బలం వుంది. అన్నిటినీ మించి న్యాయబద్ధమైన నైతిక బలముంది. అదే విధంగా చిత్రంలో కథా బలం వుంది. కథనం బలం వుంది. సంభాషణలలో బలం వుంది. ఎత్తుగా ఎదిగిన ముఖ్యమైన పాత్రల సంఘిభావ బలం వుంది. కథా భాగాల సందర్భ శుద్ధితో అమరిన సన్నివేశాల బలం వుంది. విరోధం, వినోదం, శృంగారం, సంగీతం, ఛాయాగ్రహణం, ఫైటింగులు, సస్పెన్సు, ఎడిటింగు సమవృద్ధిగా బలం చేకూర్చుకున్నాయి. ముఖ్యంగా ప్రేమ అన్ని అడ్డంకులను, అవరోధాలను ఎదుర్కొని తన బలాన్ని దిగ్విజయంగా నిరూపించుకుంది. ఇలా వివిధ అంశాల్లోని బలాబలాలతో అలుపెరుగకుండా, అలసట చెందకుండా, ఆసక్తిని రేకెత్తిస్తూ, ఉత్కంఠతో, ప్రారంభం నుండి పరిసమాప్తం వరకు చిత్రం పరుగు తీస్తుంది.

ఇది ప్రేమ కథా చిత్రం. ప్రేమ వసందుగా వుంటుంది. ఒక్కోసారి విపతుల్యమవుతుంది. దానవులు, దేవతలు సాగించిన సాగర మథనంలో మొదట హాలాహల మొగిసి ఆవల అమృతం చిలికినట్లు, ఈ చిత్రంలోని ప్రేమ సాగరాన్ని ప్రియురాలి తండ్రి, బంధువులు దానవులై, ప్రియుడి తాత, ఇతర సానుభూతి పరులు దేవతలై, మధించటంతో అదిలో ప్రేమ విషకుంభమవుతుంది. విషవాహినిని ఈది, అమృత ధారలు ఆస్వాదించి ఆనందించేందుకు, ఆ ప్రేమికులకు పోలీసు బలం అండదండలు అవసరమవుతుంది. అందువల్ల ఈ ప్రేమ కథకు పోలీసు వ్యవస్థను జోడించబడింది.

ప్రేమకథ పోలీస్ స్టేషన్‌లో, ఫ్లాష్ బ్యాక్‌గా ప్రారంభమవుతుంది. శీను (వినీత్) అతని కాలేజిమేట్ మధు (మహేశ్వరి) గాఢంగా ప్రేమించుకుంటారు. అడ్డంకులన్నిటినీ అధిగమించి పెళ్లి చేసుకో నిశ్చయించుకుంటారు. వారి అంతస్తులు వారికి అడ్డుతగులుతాయి. శీను పేదవాడు. తల్లిదండ్రులను కోల్పోవటంతో తాత (నాగేష్) పెంపకంలో పెరుగుతాడు. మధు శ్రీమంతురాలు. ఆమె తండ్రి హరిశ్చంద్రప్రసాద్ (రామిరెడ్డి) ఆమెకు తన స్థాయికి తగ్గ అబ్బాయితో పెళ్లి చెయ్య దలుస్తాడు. శీను, తన కూతురు మధును ప్రేమిస్తున్నాడని తెలిసి, అతన్ని తప్పుడు కేసుల్లో ఇరికించి, పోలీస్ స్టేషన్‌లో బంధిస్తాడు హరిశ్చంద్రప్రసాద్. శీను పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకొని పారిపోతూ వుంటే, సర్కిల్ ఇన్స్‌పెక్టర్

తరువాయి 11వ పేజీలో

వారఫలాలు

8.4.2000తేది నుంచి 14.4.2000తేది వరకు: మేషంలో గురు, కుజు, శనులు; మేషంలో 13తేది నుండి రవి; కర్కాటకంలో రాహువు; మకరంలో కేతువు; మీనంలో బుధ, శుక్రులు, 13తేది నుండి రవి; వృషభ, మిథున, కర్కాటక, సింహాలలో చరిస్తుడు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం)

వృత్తి, వ్యాపార, వ్యవసాయాలలో ఆశించిన ఆదాయం ఉండదు. ఖర్చులు మాత్రం ఎక్కువగా ఉంటాయి. కొత్త వ్యాపార ప్రయత్నాలు, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. బంధువుల నుండి శుభవార్తలు వింటారు. సమస్యలుగా వున్న పనులు అనుకూలంగా మలుపు పొందుతాయి. వాహన రిపేర్లు, అనుకోని ప్రయాణాలు, కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది. అధికారుల సహకారం పొంది నూతనోత్సాహం జరుగుతాయి.



వృషభం

(కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

ఆదాయం కంటె ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆర్థికపరమైన వత్తిడి ఎక్కువగా ఉంటుంది. రావలసిన బాకీలు నిలబడి పోతాయి. రుణం పలుకుబడితో పనులు పూర్తి చేసినొనవలసి వుంటుంది. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. ఉద్యోగ శ్రమ, బాధ్యతలు పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. నూతన పరిచయాలు, దైవ సాంఘిక కార్యాలలో పాల్గొంటారు. రాజకీయ పలుకుబడి, విద్యా ప్రగతి బాగుంటుంది. శ్రమకు తగిన ఆదాయం ఉండదు.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థికస్థితి, ఆదాయం బాగుంటుంది. ధర్మ, దైవ కార్యాలలో పాల్గొంటారు. వ్యాపార, పరిశ్రమ రంగాలలో పెట్టుబడుల ప్రయత్నాలు చేస్తారు. దూర బంధుమిత్రులను కలుసు కొంటారు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. శుభకార్య నిర్ణయాలు జరుగవచ్చును.



కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికస్థితి సామాన్యంగా ఉంటుంది. అనుకున్న పనులు కార్యరూపం దాలుస్తాయి. తగాదాలు, పేచీలు సర్దుబాటు కాగలవు. నూతన వస్తువులు కొనడం, స్థిరాస్తుల కొనుగోలు, గృహనిర్మాణ రిపేర్లుంటాయి. ప్రముఖులతో పరిచయాలుంటాయి. విద్యార్థులు బాగా పరిశ్రమ చేస్తారు. అదనపు బాధ్యతలు ఉద్యోగులు మోయవలసి వుంటుంది. అధికారుల ఆదరణ బాగుంటుంది. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

వృత్తి, వ్యాపారాలలో ఆదాయం అవకాశం బాగుంటుంది. స్థిరాస్తుల లావాదేవీలు జరుగవచ్చును. విద్యార్థులు మంచి ప్రగతిని సాధిస్తారు. రావలసిన బాకీలు చేతికి అందుతాయి. తగాదాలు, కోర్టు వ్యవహారాలు సర్దుబాటు కాగలవు. అనుకున్న పనులు సక్రమంగా జరిగిపోతాయి. ఉద్యోగుల స్థానమార్పుకు అవకాశాలున్నాయి. అదనపు బాధ్యతలు పెరిగి అధికారులతో సఖ్యత ఉంటుంది.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు; హస్త, చిత్త 1,2పాదాలు)

ఆర్థికస్థితి సంతృప్తికరంగా ఉండదు. రావలసిన బాకీలు నిలబడి వత్తిడి పెరుగుతుంది. అవసరాలకు రుణం చేయవలసి రావచ్చును. అనుకున్న పనులు నిదానంగా సాగుతాయి. ఉద్యోగస్థులు బాగా శ్రమపడతారు. ఉన్నదానితో సంతృప్తి పెందడం మంచిది.



తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1, 2, 3 పాదాలు)

బంధుమిత్రుల తోడ్పాటు బాగుంటుంది. అందుచే మీ పనులు ముందుకు సాగుతాయి. కుటుంబ సభ్యులతో విభేదాలుండి సర్దుకుంటాయి. అనుకోని ప్రయాణాలు, అధికారిక పనుల వల్ల శ్రమ ఉంటుంది. అధికారుల మద్దతు పూర్తిగా ఉంటుంది. శుభకార్య నిర్ణయాలు జరుగవచ్చును. శుభకార్యాలలో పాల్గొంటారు.

పంచాంగం

పండుగలు

తేది 12 బుధవారం శ్రీరామనవమి
తేది 16 మొహరం, మహావీర జయంతి.

ఏప్రిల్ తిథులు

చైత్ర శుద్ధ

తేది 8 శని చతుర్థి సా 5.3 గం.వ
తేది 9 ఆది పంచమి సా 3.15 గం.వ
తేది 10 సోమ షష్ఠి సా 12.50 గం.వ
తేది 11 మంగళ సప్తమి సా10.25 గం.వ
తేది 12 బుధ అష్టమి ఉ 8.20 గం.వ
పిదప పూర్తి నవమి
తేది 13 గురు దశమి రా 3.50 గం.వ
తేది 14 శుక్ర ఏకాదశి రా 1.45 గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.



వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఎంత సహాయం పొందినా పనులు అనుకున్నంత వేగంగా జరగవు. ఆర్థికస్థితి బాగుంటుంది. రావలసిన బాకీలు, మంజూరు కావలసిన రుణాలు ఆలస్యం కాగలవు. కుటుంబ వ్యక్తులతో, మిత్రులతో విభేదాలు, వాదాలుంటాయి. కొత్త వారి పరిచయాలు, పాత మిత్రులను కలుసుకొనడం జరుగుతుంది. ఆస్తి పరిష్కారాలు నిలిచిపోతాయి. డబ్బు, వస్తువులను పోగొట్టుకొనకుండా జాగ్రత్త పడాలి. అధికారుల సహకారం ఉద్యోగులకు పూర్తిగా ఉంటుంది.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆదాయం పెరుగుదలతోపాటు, అదనపు ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. బంధు మిత్రులతో తగాదాలు రాకుండా జాగ్రత్త పడాలి. రావలసిన బాకీలు, తీర్చవలసిన బాకీలు కొంత తీరుతాయి. ఉద్యోగులలో కార్యదక్షత, అధికారులతో చనువుగా మెలగడం జరుగుతుంది. విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాస్తారు. వ్యాపారవృద్ధి అవకాశాలు కొత్తవి లభించగలవు. దైవ, సాంస్కృతిక కార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం జాగ్రత్త గా కాపాడుకోవాలి. గతంలోని వ్యవహారాలు, సమస్యలు సర్దుబాటు కాగలవు. బంధువుల రాకపోకలుంటాయి.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆశించినంత రాబడి ఉండదు, తరచు మానసికాందోళన, కోపం ఎక్కువగా ఉంటుంది. స్థిరాస్తులపై రాబడి మాత్రం కొంత పొందుతారు. విలువైన వస్తువులు కొనడం, సన్నిహితుల వల్ల సమస్యలేర్పడటం జరుగుతుంది. ఉద్యోగులు సంపాదన బాగున్నా, అధికారులను గమనించుకొనాలి. బాధ్యతల నిర్వహణ బాగానే ఉంటుంది.



కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆదాయం బాగుంది, వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి అవకాశాలను పొందుతాయి. కుటుంబ సమస్యలు, ఉద్యోగ సమస్యలు గతంలో నివి పరిష్కారం కాగలవు. రావలసిన బాకీలు కొంత మేరకు వస్తాయి. కుదుర్లు, కీళ్ల బాధలు కలుగవచ్చును. అధికారుల తోడ్పాటుతో ఉద్యోగ నిర్వహణ జరుపుకొంటారు.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. విలువైన వస్తువులు కొనడం జరుగుతుంది. వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో కొత్త ప్రయత్నాలు, పెట్టుబడులు సల్పుతారు. అధికారులలో సఖ్యతగా ఉండి, ఉద్యోగ విధులు సక్రమంగా నిర్వర్తిస్తారు. విద్యార్థులకు పరీక్షలు విజయవంతం కాగలవు. డబ్బు, పలుకుబడి అర్థం పెట్టి పనులు సాధిస్తారు. శుభకార్య నిర్ణయాలకు అవకాశాలున్నాయి.

జనవాణి

3వ పేజీ తొరువ

సైనిక బలగాలు పాకిస్తానీ మద్దతుగల ఛెర రిస్టుల ఆటకట్టించడానికి పనికి వస్తాయి. కాని అది ఒక్కటే సరిపోదు. ప్రజలలో అభద్రతా భావాన్ని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప జేయాలి. అందుకు రాజకీయంగా గట్టి కృషి జరగాలి. అప్పుడుగాని మిలిటెంట్లు ఏకాకులు గారు.

ముచ్చెర్లెడ్డిపాళెం మేక నజీసాహెబ్

పెరుగుదలకు అంతం లేదా?

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడా పెడా పన్నులు వడ్డించి సామాన్యుడి చుటకు భారం చేస్తున్నాయి. ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా బడ్జెట్ సమయంలో వడ్డింపులు ఏమీ లేవం టూనే రెండు రోజుల తర్వాత గ్యాస్ సిలిండర్ ధరను ఒకేసారి యాభై రూపాయలుపెంచేసి మధ్య తరగతియులు కోలుకోని విధంగా దెబ్బతీశారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో విద్యుత్ ఛార్జీలు పెంచాలని సన్నాహాలు చేస్తుంది. దీనికి కారణం సంస్థ నష్టాల్లో కూరుక పోవడమే కారణమంటున్నారు. ఈ నష్టాలకు బడా పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు కట్టని బిల్లులే కారణం. రేషన్ షాపుల్లో ఇచ్చే బియ్యం, కిరోసిన్, గోధుమల రేట్లు పెంచేశారు. బహిరంగ మార్కెట్‌లో ప్రతి వస్తువు ధరలు రెక్కలొచ్చి వున్నాయి. ప్రభుత్వ విధానాల పేద, మధ్యతరగతి వర్గ ప్రజలు జీవించే హక్కును కాపాడిన అవసరం ఎంతైనా వుంది. సబ్సిడీరేటు తగ్గించడం వల్ల ధరలు పెరుగుతున్నాయంటున్నారు. కానీ ప్రజల జీవన ప్రమాణాలు పెంచే యత్నాలే ప్రభుత్వాలు చేయడం లేదు.

నెల్లూరు ఎస్వీ కిషోర్‌కుమార్

ఈ శాసనాల్లో ఏదో ఉంది

కోవూరు స్టేబీడి కాలనీ సమీపాన గల పురాన్ పావలీ దర్గా ఆవ్యేయ భాగపు కట్టడం క్రింది భాగంలో రాతిమీద తమిళంలో చెక్కిన రెండు శాసనాలున్నాయి. చరిత్రకారులు ఈ శాసనాలు పరిశీలించి ఆ శాసనాల్లో దాగివున్న విషయాలను తెలుగులోనికి తెమ్మని విన్నతి.

కోవూరు మేక అమీర్

కాంగ్రెస్‌వాదులు ఏం చేస్తున్నట్లు?

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ పెప్పు ను తెలుగుదేశం పార్టీకి చెందిన సామంతుల సుబ్బారెడ్డికి కాంగ్రెస్‌వాదులే అప్పగంగా అప్పచెప్పారన్నవచ్చు. షుగర్ ఫ్యాక్టరీ ఎన్నిక లను అకస్మాత్తుగా ప్రకటించలేదు. కాని జిల్లా నుంచి ఇటివల గెల్చిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాని, షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోకి రైతులిచ్చే నియోజక వర్గాల్లోని మాజీ కాంగ్రెస్ నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, జి.రెడ్డి నివి పేరెత్తిలు ఏ మాత్రం కనీస ప్రయత్నం చేయలేదు. కాంగ్రెస్ పార్టీ తరపున ఒక అభ్యర్థిని నిలిపేందుకు వ్యూహరచన చేయ లేదు. పార్టీ కన్నా బంధుత్వాలు వాస్తు కావడం, ధన బలం ముందు కాంగ్రెస్ వాయకులు మోకరిల్లినట్లుంది. షుగర్ ఫ్యాక్టరీ ఎన్నికలను ఒక గుణపాఠంగా తీసుకొని కాంగ్రెస్ నేతలు భవిష్యత్తులో పనిచేస్తే బాగుంటుంది.

నెల్లూరు విడ. ప్రసాదరెడ్డి

చెరకు క్రషింగ్ సంగతి చూడండి

కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో ఫిబ్రవరి 23తేది క్రషింగ్ ఆగిపోయింది. అధికారులను అడిగితే బ్రేరింగ్ పగిలిపోయింది, రిపేరు చేయడానికి బెంగళూరు నుంచి ఇంజనీర్లు వస్తారని చెబుతున్నారు. ఫ్యాక్టరీ ఆవరణలో చెరకు ఎండిపోతుంది. గ్రామాలల రైతులు చెరకు నరికించుకు పిలిపించిన బ్యాచ్‌లకు ఇచ్చే బేటా, బియ్యం ఇవ్వలేక నానా అవస్థలు పడుతున్నారు కాని అధికారులు మాత్రం ఈ వ్యవహారాలన్నీ పట్టనట్లున్నారు. ఫ్యాక్టరీ లో సక్రమంగా మరమ్మత్తులు చేయించకుండా ఫ్యాక్టరీ ఆవరణలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి గుడిని కట్టించారు. అదే మంచే రైతులను విహారయాత్రలకు కూడా తీసుకెళ్తున్నామని చెబుతున్నారు. కొత్త పాలక వర్గం అయినా నిరంతర క్రషింగ్‌కు ఏర్పాటు చేయాలి.

కోవూరు బాధిత రైతులు

మాటనిలబెట్టుకొన్న బిజెపి

కేంద్రంలోని వాజ్‌పాయి ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానాల మేరకు మధ్యప్రదేశ్‌లో చత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్‌లో ఉత్తరాంచల్, బీహార్‌లో వనాంచల్ రాష్ట్రాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడం అనందకరం. చిన్న చిన్న రాష్ట్రాల పరిపాలనా సౌలభ్యానికి అనుకూలంగా వుంటాయి.

నెల్లూరు గునుపాటి వేణుగోపాల్

వ్యాసం బాగుంది

దేశ వ్యాప్తంగా వున్న న్యాయవాదులు ఎందుకు సమ్మె చేస్తున్నారో సామాన్యులకు అర్థం కాలేదు. కాని మార్చి 24తేది జమిన్ రైతులో సీనియర్ న్యాయవాది మల్లిఖార్జున రావు రాసిన వ్యాసం వల్ల న్యాయవాదుల సమ్మెకు కారణాలు తెలిసాయి. డబ్బున్నవారు ఏదో విధంగా న్యాయాన్ని పొందుతారు. ఇప్పటికె న్యాయం అందుబాటులో లేని సామాన్యుని సంస్కరణలు మరింతగా వని చేస్తే ఎలా?

సైదరాబాద్ డాక్టర్ గౌరీ శంకర్

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తొరువ

ఉభయులం స్వీకరించెదము అని నెహ్రూ పేసిన సూచనకు లాయక్ అలీ అంగీకరించ లేదని తెలిసినప్పుడు, పాక్ మనస్తత్వం రణరంగానికి సిద్ధమవుతున్నదని విషయజ్ఞులు భావించేటందుకు అవకాశం కలిగింది. అటు పిమ్మట జరిగిన బెంగాల్ యుద్ధకాండ (అనధికార రీత్యా జరిగిన యుద్ధం) అరంధం కాగానే, ఇక భారత్ -పాక్ యుద్ధం తప్పదు అనిపించింది. పాకిస్తాన్‌లో పాది మతఘలు జరిపే అన్యాయాలను స్పష్టంగా ఖండించ గలవారు వున్నారా? అనిపించింది. ఇటూ, అటూ కూడా సంకుచిత మతోన్మాద పూరితులు ప్రజలను రెచ్చగొట్టడం ఆరంభించారు.

ఇంతలో అటూ, ఇటూ జరిగిన ఘోరములను గురించి నిజం చెల్లదీ కాదా ఉభయతా బుద్ధిమంతులు వాటిని ఖండించడం జరిగింది. ఇది ప్రథమంగా ఇప్పుడే సంభవించింది మున్ముందు గూడా ఇట్టి వాతావరణమునే ఉభయ పక్షాలూ పెంపు చేయగల్లితే మంచిది.

కాని రెండు అర్ధంకులు వున్నవి. ఒకటి పాకిస్తాన్ ప్రజల్లో జీవ్రమైన మతవెర్రి, రెండవది కాశ్మీర్ సమస్య. ఈ రెండు విధాల మతరీత్యా రాజ్యం లోపల, రాజకీయంగా (ఇండియా మీద పెత్తనం చేసే ప్రధాన కారణం) రాజ్యం వెలుపల పాకిస్తాన్ ప్రజ విపరీతమైన చిత్తవృత్తిని కలిగివుంటే, పాక్ ప్రభుత్వం దానిని అధిగమించి భారత రాజ్యంతో సఖ్యంగా వుండడం అసంభవం.

ముఖ్యమంత్రికి మునిసిపల్ సన్మానం

నెల్లూరు పురపాలక సంఘం, నెల్లూరు జిల్లా బోర్డులు మద్రాసు ప్రధాని శ్రీపాసాపాటి కుమారస్వామి రాజా గారికి 2తేది సన్మానం జరిపినవి.

సామాన్యమైన తెలుగులో కుప్పంగా వ్రాయబిన మునిసిపాలిటి సన్మానపత్రానికి ఛైర్మన్ శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి గారు చదివి సమర్పించారు. అందులో నీటి సౌకర్యం, డ్రైనేజి అభివృద్ధికి వెంటనే పరిశోధనలు ప్రారంభించవలసి వుందని, నదుకూరు రోడ్డును సిమెంటు రోడ్డు చేయుటకు అర్థించిన అప్పు, విధానాలను పునరాలోచించి మంజూరు చేయవలెనని విజ్ఞప్తిచేసిరి.

నెల్లూరుసంగతులు

4వ పేజీ కొరవ

పంపిణీ చేసి లాభాలు పొందారు. కిరోసిన్ కూపన్లు వేసేందుకు టౌన్‌లోని ఏ డీలర్ కూడా ప్రభుత్వం నిర్దేశించిన పెట్టెను ఏర్పాటు చేయకపోయినా రెవిన్యూ అధికారులు ఈ వ్యవహారాన్ని పట్టించుకోక పోవటం విశేషం. కార్డు నెంబరును బట్టి ఇంటింకి వెళ్లి ఈ కూపన్లను పంపిణీ చేస్తే వాస్తవ కార్డుదారునికి అన్యాయం జరుగదు. పై పెచ్చు ప్రభుత్వానికి ఇంకా కొన్ని లక్షల లీటర్ల కిరోసిన్ మిగులుతుంది. కాని డీలర్ల మామూళ్లతో బతికే రెవిన్యూ అధికారులకు అంత ధైర్యం ఎక్కడిది?

ఫోన్లలో ఆకతాయిల వేధింపులు!

నెల్లూరు టౌన్‌లో కొందరు ఆకతాయిలు ఫోన్లలో మహిళలను అసభ్యకరమైన మాటలతో వేధించడం ఇటీవల కాలంలో ఎక్కువై పోయింది. టౌన్‌లోని వేల మంది టెలిఫోన్ వినియోగదారుల్లో ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు ఇటువంటి టెలిఫోన్లను ఎత్తుకొన్న వాళ్లే. కాని బయట చెప్పుకొంటే ఎక్కడ పరువు పోతుందోనని భయపడి ఊరుకొన్న ఘటనలే ఎక్కువగా ఉండడంతో ఈ పోకిరి రాయుళ్లకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. గ్రూపుగా ఏర్పడిన కొందరు పోకిరి వెధవలు ఎంచుకొన్న నెంబర్లకు రోజుకో ఐదారుసార్లు ఫోన్లు చేసి ఏదేదో మాట్లాడుతుండడంతో పలువురు మహిళలు బిక్కచచ్చి పోతున్నారు. కొందరు మహిళలు ధైర్యం చేసి తమ ఫోన్లను ప్రత్యేక పరిశీలనలో వుంచినా ఫలితం కనిపించడం లేదు. ఫోను చేయగానే ఏ నెంబర్ నుంచి ఫోన్ వచ్చిందో తెలుసుకొనే ప్రత్యేక పరికరం కోరిన వినియోగదారులకు పెట్టే సౌకర్యం నెల్లూరు టౌన్‌లోని ఎలక్ట్రానిక్ ఎక్ఛేంజిలకు వుంది. కాని టిడిఎం ఈ వ్యవహారంలో ఎందుకో చొరవ ప్రదర్శించడం లేదు. ఈ పరికరం అమర్చే చర్యలు తీసు కొంటే తప్ప ఈ ఆకతాయిల ఫోన్లు చేయడానికి బ్రేకు పడదనాలి.

సుబ్బారెడ్డి చేతికే కోవూరు షుగర్ ఫ్యాక్టరీ పగ్గాలు!

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ బలపర్చిన సామంతు సుబ్బారెడ్డి ఘనవిజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ములుమూడి రామచంద్రా రెడ్డిపై 1,646 ఓట్ల మెజార్టీతో గెల్చి మూడవసారి ఛైర్మన్ కుర్చీలో కూర్చోబోతున్నారు. ఫ్యాక్టరీ పరిధిలో 3,615 ఓట్లుండగా 3,001 పోలయ్యాయి. వీటిలో సుబ్బారెడ్డికి 2,265 ఓట్లు రాగా, ప్రత్యర్థి రామచంద్రా రెడ్డికి 619 ఓట్లు, ఇండిపెండెంట్లుగా పోటీ చేసిన దవనం అంజనరావు 75 ఓట్లు, జి. రామకృష్ణప్రసాద్‌కు కేవలం 16 ఓట్లు మాత్రమే వచ్చాయి. 26ఓట్లు చెల్లలేదు.

డైరక్టర్ల పదవుల కోసం ఎన్నికలు జరిగిన 14 సెగ్మంట్లలో కోవూరు సెగ్మంట్ నుంచి డైరక్టర్‌గా కాటంరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంప్లాయీస్ సెగ్మంట్ నుంచి కంచర్ల శ్రీహరి నాయుడు, యల్లాయపాళెం నుంచి దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం నుంచి వుక్కాల ప్రకాశరావు, ఇందుకూరుపేట నుంచి పి. మునెయ్య, లేగుంటపాడు నుంచి ఎన్. లక్ష్మినారాయణరెడ్డి, కాళయకాగొల్లు నుంచి గుమ్మా వెంకయ్య ఎన్నికయ్యారు. రేబాల సెగ్మంట్ నుంచి గూడూరు శ్రీనివాసులురెడ్డి, వేగూరు నుంచి చింతల నర్సయ్య, పాటూరు నుంచి అట్ల రవీంద్రయ్య, నెల్లూరు నుంచి మోహన్‌రామిరెడ్డి, ఇందుకూరుపేట బిసి సెగ్మంట్ నుంచి ఎం.పిచ్చిరెడ్డి, దువ్వూరు సెగ్మంట్‌లో శంకరరెడ్డి, దామరమడుగు నుంచి బండి సుధాకరరెడ్డిలు గెలుపొందారు. మునుపెన్నడూ లేని రీతిలో ఈసారి షుగర్ ఫ్యాక్టరీ పదవుల కోసం పోటీ చేసిన నేతలు ప్రచారం సాగించారు.

సీనియర్‌సివిల్ జడ్జికోర్టు (సబ్ కోర్టు), నెల్లూరు

E.P. No. 67/1996 O.S. No. 21/1991

Between :

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, నెల్లూరు – డిక్రీహోల్డరు / వాది

And

(1) దువ్వూరు ఆదినారాయణరెడ్డి, వగైరాలు – జె.డి.ఆర్.లు / ప్రతివాదులు

స్థిరాస్తి వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నంబరు వాది రూ.85,450.50పై.లు డిక్రీ బాకీ దరిమిలా వడ్డీ ఖర్చులు రాబట్టు నిమిత్తమై క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను బహిరంగముగా వేలము వేసి వేల ములో వచ్చిన మొత్తము డిక్రీబాకీలోనికి జమ చేయవలసిందిగా కోరుతూ పై కోర్టులో E.P. No. 67/1996 అమలు దరఖాస్తు దాఖలు చేసియున్నారు.

ఈ క్రింద కనబరిచిన షెడ్యూలు దాఖలా ఆస్తులను కోర్టువారు నెల్లూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో 18.4.2000 తేదిన పై కోర్టు ఆవరణలో ఉదయం 10.30 గంట లకు బహిరంగముగా వేలము వేయ బడును. వేలములో పాల్గొన దలచిన వారు 18.4.2000 తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై పాల్గొన వచ్చును.

SCHEDULE

Item No.1: Nellore Dist. Registration, Muthukur Sub-Registration, Wet land situated in Brahmadevam village, bearing Patta No. 71, Survey No. 21, out of a total extent of Ac.6.18 cents of land in which an extent of 4.18 cents of land (1.69 hectares) bounded as follows: East & West: Irrigation canal, South: Land of Chandrasekar Reddy, North: Poramboke Donka. Total Extent: 4.18 acres (1.69 hectares). DHR's Value Rs.25,000 Upset price fixed at Rs.30,000 per acre.

Item No. 2: Nellore Dist. Registration, Muthukur Sub-Registration, Wet land situated in Brahmadevam village, bearing Patta No. 260, Survey No. 20-2; out of a total extent of 1.00 acres of land (0.405 hectares) bounded as follows: East : Land of Dora Tirupalaiah; South : Land of Duvvuru Adinarayana Reddy; West : Surplus canal; North : Irrigation canal. Total extent : 1.00 acres (0.405 hectares); DHR's Value Rs.6,000; Upset price fixed at Rs.30,000 per acre.

Total Extent of Items No.1 & 2 : Acs.5.18 cents

Total Value of two Items : Rs.31,000/-

Upset price fixed at Rs.30,000/- per acre.

M. GOPALACHARI, DHR's Advocate, Nellore

Padmavathi Ads, Ph: 339500

పెన్నా బ్రిడ్జిపై లైట్లు వారంలో వెలుగుతాయి

పెన్నా బ్రిడ్జిపై వారం రోజుల్లో లైట్లు వెలిగేలా చేస్తానని మునిసిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనూరాధ హామి ఇచ్చారు. ఏప్రిల్ 1తేది వెంకటేశ్వరపురం ప్రాంతంలో పర్యటించినప్పుడు పెన్నా బ్రిడ్జిపై లైట్లు లేక రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని ఇక్కడి ప్రజలు ఆమె దృష్టికి తీసుకెళ్లగా, ఈ హామి ఇచ్చారామె. వెంకటేశ్వరపురంలో కల్వర్టులు, డ్రైన్ల నిర్మాణానికి కూడా కృషి చేస్తానన్నారు. అన్నీ సమస్యలు పరిష్కరించాలని వున్నా మునిసిపాలిటి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందు వల్ల ముందు వెనుకా ఆలోచించాల్సి వస్తుందన్నారు. పెన్నా నది ఒడ్డున నీటి సమస్యను ప్రజలు ఛైర్మన్ దృష్టికి తీసుకరాగా మునిసిపల్ ఇంజనీర్‌ను వివరణ అడిగారు. విద్యుత్‌కోత, భూగర్భ జలాలు అడుగంటడమే దీనికి కారణమని ఇంజనీర్ ఇమాముద్దీన్ చెప్పారు. చింతారెడ్డి పాళెం దొంకలో మునిసిపాలిటీ నిర్మించిన చిన్న పిల్లల పార్కులో పనులు జరుగుతున్న తీరును అనూరాధ పరిశీలించారు.

నవాబుపేట చిన బాలయ్య నగర్‌లోని మునిసిపల్ ఉన్నత పాఠశాలలో మాజీ కౌన్సిలర్ గండవరపు సేతురామిరెడ్డి రెండు లక్షలుపైగా వెచ్చించి తన పేరిట కట్టించి ఇచ్చిన విజ్ఞాన ప్రయోగశాల, గ్రంథాలయ భవనాలను అనూరాధ తన చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాలలో ప్రయోగశాల, గ్రంథాలయం లేని లోటును తీర్చనే వీటిని కట్టించి ఇచ్చినట్లు సేతురామిరెడ్డి చెప్పారు. రమేషరెడ్డి కూడా ప్రతి కార్యక్రమంలో ఛైర్మన్ వెన్నంటే నడిచారు.

నెల్లూరు పోలీసు పనితీరు బ్రహ్మాండం

ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించు కోవడంతో పాటు పోలీసులు విధి నిర్వహణలో ప్రజలకు స్వచ్ఛందమైన ప్రత్యేక భాగస్వామ్యాన్ని కల్పించే విషయంలో మైత్రి సంఘాలు దోహద పడతాయని ఇళ్ల మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పారు. ఉగాదిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాపితంగా ప్రారంభమైన మైత్రీ సంఘాల్లో భాగంగా నెల్లూరు ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రీ సంఘాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. మైత్రీ సంఘాల వల్ల ప్రజలకు, పోలీసులకు సత్ సంబంధాలు ఏర్పడి శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించే వీలుంటుందన్నారు. గతంలో గ్రామాల్లో పెద్దల సమక్షంలో చిన్న, చిన్న తగాదాలు పరిష్కరించబడేవి. అదే పద్ధతిలో స్నేహపూరిత వాతావరణంలో మైత్రీ సంఘాలు పనిచేయాలన్నారు. పోలీస్ వ్యవస్థ జిల్లాలో సంతృప్తికరంగా పని చేస్తుంది. మైత్రి సంఘాల ఏర్పాటుతో మరింత మెరుగైన సేవలు అందించగలరన్నారు. ఎస్పీ సివి. నరసయ్య మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి మైత్రీ సంఘాలు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలన్నారు ఈ నెల 27వ తేదీలోగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైత్రి సంఘాలు ఏర్పాటు చేస్తామన్నారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, కంభం విజయరామిరెడ్డి ఈ సమావేశంలో మాట్లాడారు. ఎఎస్పీ కుమార్ వందన సమర్పణ చేశారు.

వీడియో

4వ పేజీ కొరవ

హోటల్స్ అసోసియేషన్ వారు ఆపరేషన్ చేయించుకొన్న ఒక్కొక్కరికి ఒక కాసు బంగా రం బహుమతిగా ఇవ్వడంతో పాటు భోజన వసతి సమకూరుస్తున్నారు. ఆత్మకూరు శాసన సభ్యుడు బొల్లినేని కృష్ణయ్య వెయ్యి రూపాయ లను, కావలి ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి 250 రూపాయలు అందిస్తున్నారు. ఈ ప్రోత్సాహకాలను మార్చి 31తేది ఆపరే షన్లు చేయించుకొన్న 84 మందికి జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మి, మునిసిపల్ ఛైర్మన్ అనూ రాధలు అందించారు. ఆపరేషన్లు చేయించు కోవాలనుకొనే వారికి ఇదే మంచి తరుణం.



నూనె కోటేశ్వరరావు కుమార్తె డాక్టర్ మాధవీలత, సాయికిషోర్‌ల వివాహం మార్చి 16 తేది నెల్లూరు ఆర్యవైశ్య యూనియన్ మర్చంట్స్ మ్యారేజ్ హాల్‌లో జరిగింది.

లక్ష్యాన్ని అధిగమించిన పొదుపుకు కారణం?

జిల్లాలో గత సంవత్సరం చిన్న మొత్తాల పొదుపు క్రింద 60 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా, 62 కోట్ల 30లక్షల మేర పొదుపు మొత్తాలను సేకరించి లక్ష్యాన్ని అధిగమించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మి చెప్పారు. 1తేది గోల్డన్ జూబ్లీ హాల్‌లో చిన్న మొత్తాల పొదుపు సంస్థ నిర్వహించిన బంపర్ డ్రాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు జిల్లాకు ప్రోత్సాహక బహుమతిగా కోటి రూపాయలు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి కాడ్మియేల్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, చిన్న మొత్తాల పొదుపు సంస్థ స్పెషల్ తహసీల్దార్. రాళ్లపల్లి రామసుబ్బారావు పాల్గొన్నారు.

లక్ష్యానికి మించి పొదుపు ప్రభుత్వం వద్ద జరగడానికి కారణంలో జిల్లాలో గత ఏడాది బిచాణా ఎత్తేసిన ఫైనాన్స్ కంపెనీలు. ఇక ఎక్కడా డబ్బును దాచిపెట్టే ధైర్యంలేక పొదుపు పథకాల్లో పెట్టారండి బాబు!

సీనియర్ సిటిజెన్స్ ట్రంకురోడ్డు శాఖ

ఎ.పి. స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు అనుబంధంగా వుండే సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ట్రంకు రోడ్డు శాఖను 2తేదీ ఆంధ్రసభలో జితేంద్ర బాబు అధ్యక్షతన సమావేశమై ఏర్పాటు చేసుకొన్నారు. శాఖ అధ్యక్షునిగా చివుకుల సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షునిగా అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, కార్యదర్శిగా డి.వి. సుబ్బారెడ్డి, సహాయకార్యదర్శిగా వి. నరసింహారెడ్డి, కోశాధికారిగా కె. ఆదిశేషయ్య గుప్తలను ఎన్నుకొన్నారు. సమావేశానికి కౌన్సిలర్లు డాక్టర్ పి.ఎస్.ఆర్.కె. మూర్తి, పుట్టా రామకృష్ణారెడ్డి హాజరై తన చేతనైనంత సహాయం సీనియర్ సిటిజన్స్‌కు చేస్తామన్నారు.

జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

గ్రామీణ జర్నలిస్టులు తమ వృత్తిలో మరింత ముందుకు వెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, ఎ.పి. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నెల్లూరు జిల్లా శాఖ సంయుక్తంగా నెల్లూరులో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 11, 12, 13తేదీల్లో జరిగే ఈ శిక్షణా తరగతుల్లో పాఠాలు చెప్పను నిష్ణాతులైన జర్నలిస్టులు వస్తారు. ఆసక్తిగా వున్న జర్నలిస్టులు తమ దరఖాస్తులను జయప్రకాష్, కార్యదర్శి, ఎపిడబ్ల్యుజె నెల్లూరు జిల్లా శాఖ, జార్జిపేట, నెల్లూరు-1 చిరునామాకు పంపమని

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

బలరాం, పట్టి మళ్లీ పోలీస్ కస్టడీలో పెట్టారు. అది తెలిసిన శీను తాత పోలీస్ స్టేషన్‌కొచ్చి, శీను పవిత్ర ప్రేమను గూర్చి బలరాంకు వివరిస్తాడు. ఇక్కడ ప్రేమ కథ ఫ్లాష్ బ్యాక్ ప్రారంభమవుతుంది. కాని, చిత్రం ఎత్తుగడ మాత్రం, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బలరాం, బలాబలాల నిరూపణతో ఆరంభమవుతుంది. రౌడీమూక అత్యాచారానికి గురికాబోతున్న ఒక అమ్మాయిని, బలరాం రక్షిస్తాడు. ఆ కార్యక్రమంలో బలరాం ఫైటింగులతో చిత్రం పట్టుగా పాదం నిలదొక్కుకొని, గట్టిగా ముందుకు నడుస్తుంది.

హరిశ్చంద్రప్రసాద్, ప్రేమికుల పట్ల సాగించిన ప్రేమ పరీక్షలు, హింసాకాండల తర్వాత, బలరాం చొరవతో, శీను, మధు ఒకటవుతారు.

పోసాని కృష్ణమురళి రచనలో ఈ ప్రేమ కథ ప్రత్యేక పంథాలో కదలి, ఊహించని మలుపులు తిరిగి, అనూహ్యమైన వైవిధ్యంతో ముగుస్తుంది. ఆయన వ్రాసిన మాటలు ముఖ్యంగా బలరాం పాత్రకు నైతికపరంగా, హాస్యరస భరితంగా విలువను కూర్చాయి. ఈ సన్నివేశాల్లో ఏమిటి, అన్నింటా ఆయన మాటలను గురించి ఎంత గొప్పగా చెప్పినా, ఎంతో తక్కువ అనిపిస్తుంది.

దర్శకుడు రవిరాజా పినిశెట్టి ప్రతిభావిశేషాలు, ప్రతిపాత్రలోనూ, ప్రతి సన్నివేశంలోను కట్టలు తెంచుకున్నాయి. కథనంలో ఆయన ఊహా విధానం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించు కుంది.

బలరాం పాత్రలో శ్రీహరి సంభాషణా తీరు తోను, నటనాపరంగాను, శరీర సౌష్టవం తోను, ఫైటింగుల పరాక్రమంతోను, తిరుగు లేని హీరోగా స్థిరపడి పోయినట్లు మరోసారి నిరూపించుకున్నారు. రామిరెడ్డి విలన్‌గా వికారపుచేష్టలు కనుపరచకుండా విషపూరితమైన భావాన్ని ముఖంలోను, మాటల్లోను, చేష్టల్లోను మొత్తగా బహిర్గతం చేశాడు. రాతగా నగేష్ మరువరాని నటనను చూపిద్దాడు. మధు పాత్రలో మహేశ్వరి, ప్రియునితో శృంగార నైపథమైంది. పవిత్ర ప్రేమకు

జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

పటిష్టంగా చేయించాల్సిన ఇంజనీరింగ్ అధికార్లు కాకిలి, పరిజమూరు పట్టణాల్లో నివాసాలుంటూ చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. ఈ నీటి ప్రాజెక్టు ఉ.ఇ. నెలకు ఒకటి రెండుసార్లు ఎ.ఇ.లు నెలకు మూడు, నాలుగుసార్లు వచ్చి ఒక పూట గడిపి కాంట్రాక్టర్లు పెట్టే విందులు ఆరగించి అదే రోజు పలాయనం చిత్తగిస్తున్నారు. నక్కత కోట్లాది రూపాయలతో జరిగే పనులకు పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్లు, వారి ఏజంట్లు ఇష్టా రాజ్యంగా నాణ్యత లేకుండా పనులు జరిపిస్తున్నారు. ఉన్నతాధికార్లు అయిన ఎస్ఈ, ఇ.ఇ ఆపై స్థాయి అధికార్లు వచ్చినప్పుడు మాత్రం అందరు హాజరు కావడం, వారు వెళ్లగానే జారుకోవడం పరిపాటైంది. గండిపాళెం నుండి దాదాపు 50 కి.మీ దూరాన గల యర్రబల్లి, నర్రవాడ, జడదేవి, చెరువుపల్లి, పెదిరెడ్డిపల్లె, కొండాయపాళెం తదితర గ్రామాలకు పైపుల ఏర్పాటుకు తవ్విన కాలువల్లో హార్డు రాక్ వచ్చిన చోట పైపులకు గట్టి పత్రిక లేకుండా నివారించేందుకు ఇసుక పోయాల్సి వుండగా, ఆటువంటి పనులు చేసిన దాఖలాలు కంటికి మచ్చుకైనా కనిపించడం లేదు. వేలాది మంది గ్రామీణ ప్రాంత ప్రజలకు ఫ్లోరిన్ రహిత త్రాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ పథకం ఆదిలోనే నీరు కారి పోకుండా కట్టుదిట్టంగా నిర్మాణాలు సత్వరం పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలి.

రాపూరుకు ఎస్ఐని నియమించండి

రాపూరు పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ లేక పోవడం వల్ల మండల పరిధిలోని 43 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐని అకారణంగా సస్పెండ్ చేసింది మొదలు ఎవరినీ ఎస్ఐగా నియమించక పోవడం వల్ల స్టేషన్‌కు ఫిర్యాదు చేస్తే వెళ్లిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సొమంగా రోజులకు ప్రధాన కేంద్రమైన రాపూరులో ఎస్ఐ లేకపోవడం వల్ల రోజులు పెరిగి పోతున్నారు. బ్రాందీ షాపుల వద్ద మందు బాబులు సృష్టించే గందరగోళాల వల్ల మూకలు రోడ్లపై తిరగ లేకున్నారు. ఎస్ఐ లేనిది అవకాశంగా తీసుకొని వ్యాపారం చెంబుర్లాట జోరందుకున్నాయి. రాపూరు స్టేషన్ పరిధిలో మూడు దారి దోపిడిలు జరిగితే వాటి దర్యాప్తులో పురోగతి లేదు. స్టేషన్ పర్మినెంట్ ఎస్ఐను నియమిస్తేగాని ఇక్కడి పరిస్థితులు అదుపులోనికి రావు.

పారిశుధ్య సిబ్బందికి పండగ అడ్వాన్సులు

జీతాలు ఇవ్వలేదని విధులు నిర్వహం చకుండా మొరాయించి వున్న గూడూరు మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని తనదారికి తెచ్చుకోను చైర్మన్ కోడూరు కల్పలత తెర పైన పథకం వేసి అమలు పర్చారు. 4తేదీ నాడు పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న మహిళలకు ఒక్కొక్కరికి మూడు చీరలు, జాకెట్లు, మూడు టవళ్లు, పురుషులకు రెండు ప్యాంట్లు, రెండు చొక్కాలు, 3 టవళ్లతో పాటు జీతంలోకి గాను రెండేసి వేల రూపాయలను చైర్మన్ అడ్వాన్సుగా ఇచ్చారు. రెండు వారాల్లో జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచే బాధ్యత మాత్రం స్వీకరించాలని సుతిమెత్తగా చెప్పారామె. దీంతో సంతోషపడ్డ సిబ్బంది పండుగ రోజు నుంచే పారిశుధ్య పనిలో నిమగ్నమయ్యారు.

నియమ నిబంధనలకు మంగళం

రాపూరులోని బ్రాందీ షాపులు తెరిచేందుకు, మూసేందుకు నిర్ణీత వేళలను పాటించడం లేదు. ఉదయాన్నే టీ అంగళ్లతో పాటే తెరుస్తూ, ఊరు నిద్రపోయిన తర్వాతగానీ మూయడం లేదు. ఇక్కడి ఎక్సైజ్ అధికారులకు బ్రాందీ షాపుల యజమానులు నెలకు 50వేల రూపాయలు లంచం ఇస్తుండడంతో వారు ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదు. రాపూరు మండల పరిధిలోని గ్రామాల్లో 90 బెల్టు షాపులు నెలకొల్పిన ఘనత ఎక్సైజ్ శాఖకే దక్కిందనాలి. కడప జిల్లా నుంచి అక్రమ మద్యాన్ని తెచ్చి బ్రాందీ షాపుల వారు బెల్టు షాపుల ద్వారా అమ్ముతున్నారు. ఒక సిఐ, నలుగురు ఎస్ఐలు, 20 మంది కానిస్టేబుళ్లు దగ్గరుండి ఆన్ని అక్రమ విషయాలు తెలిసినా పట్టించుకోవడమే లేదు. మరి ఇరి తెగించి వున్న ఎక్సైజ్ శాఖకు ముక్కుతాడు వేసే అధికారి లేడా?

అనాథైన వెంకటగిరి తెలుగుదేశం పార్టీ

వెంకటగిరి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అనాథయ్యింది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి చెందాక నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా సినీనటి శారదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించారు. కానీ రెండు మూడు నెలల కొకసారి కూడా చుట్టపు చూపుగానైనా ఆమె వెంకటగిరికి రావడం లేదు. ఐబీఎల రాజ్యసభ సభ్యత్వం లభిస్తుందని మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన శారదకు చివరికి మొండిచేయి ఎదురుకావడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనైనట్లు తెలిసింది. శారదకు బాధ్యతలు అప్పగించారన్న బాధతో వెంకటగిరి సంస్థానాధీశుడు వివిఆర్కె యాచేంద్ర కలిచేడు మైకా గనుల్లోనే పూర్తి సమయం వెచ్చిస్తున్నారు. సాయికృష్ణ యాచేంద్ర తన సంగీత గేయధారలో మునిగితేలుతున్నారు. రాంప్రసాద్ యాచేంద్ర తన అనుచరులకు కాంట్రాక్ట్ పనులు ఇప్పించుకొంటూ యమ బిజీగా వున్నారు. తమను పట్టించుకొనే నేత లేకుండా పోయారని కార్యకర్తలు కుయ్యో మొర్రో అంటున్నారు. ఏదో ఒక పదవి చంద్రబాబు ఇస్తేగాని శారద వెంకటగిరికి వచ్చి పని చేసేట్లు లేదు.

నత్తనడకన డబుల్ రోడ్ల పనులు

వెంకటగిరి నుంచి నాయుడుపేట, రాపూరు, యెర్పేడు వైపు వెళ్లే రోడ్లను డబుల్ రోడ్డుగా చేసే పనులు నత్తనడకన సాగుతున్నాయి. 20 కోట్ల రూపాయల వ్యయంతో ఈ రోడ్లను డబుల్ రోడ్డుగా మారుస్తున్నారు. అయితే ఈ పాటికే పనులు పూర్తి కావాల్సి వుండగా ఆ దిశగా పనులు జరగడం లేదు. కాంట్రాక్టర్లకు బిల్లులు ప్రభుత్వం సకాలంలో చెల్లించ పోవడం వల్ల వారు పనులు నిదానంగా చేస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు కూడా నాసిరకంగా జరిగాయన్న విమర్శలు వినవస్తున్నాయి. వున్నతాధికార్లు ఈ పనుల పరిశీలించడంతోపాటు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సి వుంది.



పోలీసు వ్యవస్థలో సరికొత్త ప్రయోగం మైత్రీ సంఘాలు నెల్లూరు ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆ సంఘ సభ్యురాలికి గుర్తింపు కార్డును ఇస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. కూర్చున్నవారిలో మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి వున్నారు.

సర్దుబాటు

మొదటి పేజీ కొరవ

ఎమ్మెల్యేలెవరూ తమ తమ నియోజక వర్గాలకు వెళ్లడం లేదు. వెళ్తే తిరిగి రాగలమన్న నమ్మకం సడలి పోతున్నది వారిలో!

ఎంత వరకు నిజమోకాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లోనూ ఇటువంటి భయం ఏర్పడిందని వార్త. ఆయన తన దినచర్యలో ఇది వరకటి కంటే అధిక జాగ్రత్త తీసుకొంటున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోకి వెళ్లాలంటే - మంత్రులు సైతం మెటల్ డిటెక్టర్ల పరీక్షకు గురి అవుతున్నారు. ఈ ప్రాణభయంతోనే చంద్రబాబు నక్సలైట్లతో సర్దుబాటుకు సిద్ధపడుతున్నారా అన్నది సందేహం. నక్సలైట్లు ఇటీవల అత్యంత ఆధునిక ఆయుధాలు సేకరించడం, ఎల్‌టిటిఇ వంటి ప్రపంచ స్థాయి టెర్రరిస్టు సంస్థలతో వారికి ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడడం ఇక్కడ గమనార్హం.

అయితే పోలీసులలో మాత్రం ఈ చర్చల పిలుపుల పట్ల ఆగ్రహం వ్యక్తమౌతున్నది. తాము ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే ప్రభుత్వం మాత్రం మెతక లొంగుబాటు ధోరణి ప్రదర్శించడం అక్రమమని, ఈ ప్రకటనల వల్ల క్రింది స్థాయి పోలీసులలో నైతిక స్థైర్యం సడలిపోతుందని వారు బాధపడుతున్నారు. నక్సలైట్లు అణచివేతకు తమకు ధైర్యం చెప్పవలసింది పోయి, అందుకోసం కేంద్ర ఇచ్చే నిధులనూ దారి మళ్ళించి, తమ ప్రాణాలకు ముప్పు తెస్తున్నారన్నది వారి ఆక్రోశం. గత సంవత్సరం రాష్ట్రంలో తీవ్రవాద సమస్యపై పోరాటానికి అనుగుణంగా పోలీసు యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికి కేంద్రం 42కోట్ల రూపాయల నిధులు ఇస్తే - అందులో ఒక్క రూపాయి కూడా అందుకోసం వెచ్చించకుండా, మొత్తం నిధులు తన ఖర్చులకు వాడుకున్నది రాష్ట్ర ప్రభుత్వం. ఆ డబ్బు సక్రమంగా వాడివుంటే తమకు ఆధునిక ఆయుధాలు సమకూరి వుండేవని పోలీసులు భావిస్తున్నారు. మొత్తం మీద నక్సలైట్లను చర్చలకు పిలవడం అన్న ఆలోచన ఎవరిలో ఎందుకు కలిగిందో మాత్రం అంతు బట్టడం లేదు.

షాక్

మొదటి పేజీ కొరవ

ఆరు గంటలు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నారు. సమీప భవిష్యత్తులో ఈ పరిస్థితి మారే అవకాశం లేదు.

నష్టాలు చెల్లించాల్సిన బాధ్యత కూడా రైతులకు పెంచాలని మంత్రి వర్గం నిర్ణయించింది. రేపో, మాపో ఆ నిర్ణయం సైతం అమలవుతుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడని నమ్మి ఓటేసిన ప్రజల రుణం ఈ రూపంలో తీర్చుకొంటున్నారు ముఖ్యమంత్రి.

పశువుల మందులు

అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును.

వివేకా మెడికల్స్

16/1295/3, పొగతోట, నెల్లూరు. ఫోన్: 327691

THE UNDISPUTED LEADER

KING AMONG CEMENTS

Priya Cement

43 / 53 / Coastal King / Super Grade Cement

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Ph: 091-861-327354. Offset Printing at Zamin Ryot Press, Nellore